జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శుక్రవారం 20 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :297 | పేజీలు : 12 | వెల : 3/-

9440231967 | PRGI No. APTEL/26/A0119,



సంవత్సరం: శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం ఋతువు: శరద్ ఋతువు ఆయనం: దక్షిణాయణం విశేషం: అమావాస్య, దీపావళి, నరక చతుర్దశి, లక్ష్మీ పూజాసూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: స్వాతి పూర్తిగా ఉంది యోగం: ఆయుష్మాన్ రా. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



వచ్చే 20 ఏళ్ల పెట్టుబడుల్లో 'ఇండియా ఫస్ట్'!

- పరిశ్రమలకు ప్రధాని మోదీ కీలక పిలుపు
- వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెంచండి..
- స్వదేశీ ఉత్పత్తుల నాణ్యతతో ప్రపంచ మార్కెట్లను గెలవండి
- ఉద్యోగుల వేతనాలు పెంచుతున్నారా?
- పన్ను రాయితీల ప్రయోజనాలు కార్మికులకూ అందాలి




భారత ప్రజాస్వామ్యం పవిత్రమైనది

- ఎన్నికలను బహిష్కరిస్తే అంతం: రాహుల్ గాంధీ
- ఓటములు ఎదురైనా పోరాటం ఆపేది లేదు..
- ఎన్నికల వ్యవస్థలో లోపాలపై ప్రజలకు వివరిస్తాం
- మోదీ సర్కారుపై జైరాం రమేశ్ విమర్శలు..

మూడు ప్రాంతాల ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి

బ్లూప్రింట్



- విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సైబరాబాద్ తరహాలో విశాఖ బే-టెక్ సిటీ అభివృద్ధి
- గ్లోబల్ సెమీకండక్టర్ డిజైన్ క్యాపిటల్‌గా తిరుపతి
- క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతి రాజధాని
- సూర్యలంక, గండికోట ప్రాంతాలకు టూరిజం మాస్టర్ ప్లాన్

అమరావతి

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం రూపొందించిన విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఆర్థిక ప్రాంతాల (ఎకనామిక్ రీజియన్స్) ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి అసలైన బ్లూప్రింట్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో ఈ మూడు ఆర్థిక ప్రాంతాల అభివృద్ధి బ్లూప్రింట్లపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు గుర్తించిన పెట్టుబడులను క్షేత్రస్థాయిలో వాస్తవరూపంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కేవలం పరిశ్రమల రాక, పెట్టుబడుల ఆకర్షణ మాత్రమే అభివృద్ధి కాదని, వాటి ద్వారా ప్రజల ఆదాయాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడటమే అసలైన పురోగతి అని ఆయన పేర్కొన్నారు. తలసరి - మిగతా 3లో



మిగులు జలాలపై హక్కులు రావు

- కొత్త ప్రాజెక్టులకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- ఏపీ, తెలంగాణకు కీలక సూచనలు..
- అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని స్పష్టీకరణ
- ట్రిబ్యునల్-2 అవార్డు వచ్చే వరకు చట్టబద్ధ విధానాలు పాటించాలని ఆదేశం
- మిగులు జలాల అంచనాతో నీటిపై హక్కులు రావని తేల్చిచెప్పిన బోర్డు

భారత్-జపాన్ బంధం మరింత బలోపేతం!

- రక్షణ రంగంలో కీలక ఒప్పందాలకు వేగం..
- 'యూనికార్న్' ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి
- స్టెల్త్ మాస్ట్ సాంకేతికత అభివృద్ధికి సహకారం..
- సముద్ర భద్రత, నౌకాదళ ఆధునికీకరణపై కీలక చర్చలు

డిసెంబర్ 2న మూడో దశ పంచాయతీ

ఎన్నికలు



- నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం..
- ఈ నెల 21 నుంచి నామినేషన్ల స్వీకరణ
- నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ
- 24న నామినేషన్ల పరిశీలన.. 27న ఉపసంహరణకు గడువు
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్
- అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగనుంది. ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఎస్ఈసీ.. డిసెంబర్ 2న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఫలితాలను వెల్లడించనున్నట్లు తెలిపింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఈ నెల 21, 22, 23 తేదీల్లో నామినేషన్లు దాఖలు చేయవచ్చు. 24వ తేదీన నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు 27వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ఖరారు - మిగతా 3లో

ఎంపీపీ ఎన్నికల వేళ ఉత్కంఠ..

పలు మండలాల్లో వాయిదా



- కోరం లేక కొన్నిచోట్ల నిలిచిన ప్రక్రియ..
- మరికొన్ని చోట్ల వర్గపోరు, వాగ్వాదాలు
- సమాన బలాబలాలతో మరికొన్ని మండలాల్లో సందిగ్ధం..
- శుక్రవారం తిరిగి ఎన్నికలు



గ్రూప్ రిజర్వేషన్లపై బెర్త్‌ల పరిమితి తొలగింపు

- రైల్వే కొత్త నిబంధనలు
- బల్క్ టికెట్ల బుకింగ్ నిబంధనలను సవరించిన సౌత్ వెస్టర్న్ రైల్వే
- గ్రూప్ బుకింగ్స్‌కు గరిష్ఠ బెర్తుల పరిమితిని పూర్తిగా ఎత్తివేత
- స్టేషన్ మేనేజర్లు, చీఫ్ రిజర్వేషన్ సూపర్‌వైజర్లకే అనుమతి ఇచ్చే అధికారం

సైనిక చర్యపై రాజకీయ రగడ



- ఆపరేషన్ సిందూర్‌పై కుంభకోణం ఆరోపణలు.. మంత్రి వ్యాఖ్యలతో దుమారం
- రాఫెల్ ధరలపై వివాదాస్పద వ్యాఖ్యలు
- మంత్రి తీరుపై బీజేపీ తీవ్ర అభ్యంతరం
- సభలో నిరసన.. బయట విమర్శల దాడి



రాప్తాడు బాలిక ఫైటర్.. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యం!

- పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం గడిపే వరకు అండగా ఉంటా
- వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్యులతో మాట్లాడిన లోకేశ్
- డిశ్చార్జ్ తర్వాతా ప్రత్యేక వైద్య సంరక్షణ



బర్డ్‌ఫ్లూ కట్టడికి స్వదేశీ వ్యాక్సిన్

- భారత్ శాస్త్రవేత్తల కీలక ముందడుగు!
- హెచ్5ఎన్1 వైరస్‌ను ఎదుర్కొనేందుకు తొలి దేశీయ టీకా అభివృద్ధి
- నవంబర్ 20న దేశానికి అంకితం చేయనున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

బీమా పథకం అవగాహనతో మారిన కుటుంబ భవిష్యత్తు.. అర్హతను గుర్తించి పరిహారం అందేలా చేసిన సీఎఫ్ఎల్ బృందం!

సాలూరు : ప్రజాజ్యోతిన్యూస్ ప్రభుత్వ బీమా పథకాలపై సరైన అవగాహన ఉంటే ఆపద సమయంలో కుటుంబానికి ఆర్థిక రక్షణ లభిస్తుందనే విషయాన్ని సాలూరులో జరిగిన బీమా పరిహారం అందజేత మరోసారి నిరూపించింది. కేవలం పథకాల గురించి వివరించడమే కాకుండా, వాటి ద్వారా లభించే ప్రయోజనాలను అర్హులైన బాధిత కుటుంబాలకు అందించేందుకు సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (సీఎఫ్ఎల్) కౌన్సిలర్లు క్షేత్రస్థాయిలో చేస్తున్న కృషి ప్రశంసలు అందుకుంటోంది.సాలూరు, మక్కువ, గజపతినగరం మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో కౌన్సిలర్లు శ్రావణ్ కుమార్, భవానీ శంకర్, మాధవరావు ప్రతినెలా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బీమా నమోదు, నామినీ వివరాలు, క్లెయిమ్ విధానాలను వివరిస్తున్నారు.ఈ అవగాహన కార్యక్రమాల ప్రాధాన్యతను కోడు కరకవలస గ్రామానికి చెందిన రెడ్డి ఈశ్వరరావు కుటుంబానికి అందిన పరిహారం స్పష్టం చేసింది. మూడు నెలల క్రితం ఈశ్వరరావు



అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన తీసుకున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పాలసీకి భార్య రెడ్డి వెంకటమ్మ నామినీగా ఉన్నారు. మరణ వార్త తెలిసిన వెంటనే స్పందించిన సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు బ్యాంకు అధికారులను సంప్రదించి, అవసరమైన పత్రాల సమర్పణతో పాటు క్లెయిమ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతగా వ్యవహరించారు.కౌన్సిలర్ల నిరంతర పర్యవేక్షణ, బ్యాంకు అధికారుల సహకారంతో బాధిత కుటుంబానికి రూ.2 లక్షల బీమా పరిహారం మంజూరైంది. సాలూరు ఎస్బీఐ ప్రధాన శాఖ చీఫ్ మేనేజర్ కమ్ నోడల్ ఆఫీసర్ అనీష్ కుమార్ చేతుల మీదుగా రెడ

గౌరీదేవిపేట సర్పంచ్ బరిలో ఉలవల సంధ్యారాణి

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు.. ఆపై నామినేషన్ ప్రక్రియ

మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు సమక్షంలో పత్రాల సమర్పణ

ఎటపాక, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి మొదలైన వేళ, పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఉలవల సంధ్యారాణి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ఎన్నికల బరిలో నిలుస్తున్న ఆమె నామినేషన్ కార్యక్రమం స్థానికంగా ఆసక్తిని రేకెత్తించింది.

ఆలయంలో పూజలు.. సచివాలయంలో నామినేషన్

నామినేషన్ పత్రాలను సమర్పించడానికి ముందుగా ఉలవల సంధ్యారాణి, మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మరియు స్థానిక నాయకులతో కలిసి గౌరీదేవిపేటలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం, నాయకులు, మద్దతుదారులతో కలిసి గౌరీదేవిపేట స్వర్ణ గ్రామం (గ్రామ సచివాలయం) కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు సమక్షంలో ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి





ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలంతా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో గౌరీదేవిపేట మాజీ సర్పంచ్ శివకనకరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము, షేక్ రఫీ, ఆకుల పుల్లారావు, మల్లెల లక్ష్మణరావు, ముక్కెర భద్రరావు, ఈశ్వరమ్మ తదితర గ్రామ పెద్దలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ బైరెడ్డి శబరి కృషితో తమ జీవితాల్లో వెలుగులు నిండుతాయని బాధితుల ఆశాభావం

ఉద్యోగ, ఉపాధి కల్పించాలని 239 రోజులుగా నిరుద్యోగుల నిరవధిక దీక్ష



ప్రజా జ్యోతి -- నందికొట్కూరు:శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ సొంత గ్రామాలు, నివాసాలు, విలువైన భూములు, జీవనాధారాలను త్యాగం చేసిన ముంపు బాధిత కుటుంబాలకు ఇప్పటికైనా న్యాయం జరగాలని శ్రీశైలం ముంపు బాధిత నిరుద్యోగుల సంఘర్షణ సమితి అధ్యక్షుడు జయన్న ప్రభుత్వాన్ని కోరారు. తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే డిమాండ్‌తో గత 239 రోజులుగా కొనసాగిస్తున్న నిరవధిక దీక్షకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.రాష్ట్ర వెలుగు కోసం తమ జీవితాల్లో చీకట్లు నింపుకున్నామని, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో సర్వస్వం కోల్పోయి నాలుగు దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో ఇచ్చిన ఉద్యోగాల హామీకి సంబంధించిన జీవో నంబర్ 98ను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.తమ సమస్యల పరిష్కారం కోసం 239 రోజులుగా దీక్షలు చేస్తున్నామని, ఎంపీ బైరెడ్డి శబరి తమ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపి కృషి చేస్తుండటంతో తమ జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని దీక్షలో పాల్గొంటున్న సభ్యులు తెలిపారు. ఆమె చొరవతో తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నామని పేర్కొంటూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.సుమారు 40 ఏళ్లుగా తమకు జరుగుతున్న అన్యాయం మరెవరికీ జరగకూడదని బాధితులు ఆవేదనతో అన్నారు. జీవనాధారమైన విలువైన భూములు కృష్ణా జలాల్లో మునిగిపోవడంతో తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితులు దెబ్బతిన్నాయని, ఉన్న ఆస్తులు కోల్పోయి రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నామని వాపోయారు.ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలను నెరవేర్చి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు బాధితులు విజ్ఞప్తి చేశారు. తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి కుటుంబాలకు జీవనాధారం చూపాలని చేతులు జోడించి వేడుకున్నారు. ఇప్పటికైనా పాలకులు తమ దీనస్థితిని అర్థం చేసుకుని జీవో నంబర్ 98 అమలుకు చర్యలు తీసుకోవాలని, 239 రోజులుగా కొనసాగుతున్న తమ నిరీక్షణకు ముగింపు పలకాలని శ్రీశైలం ముంపు బాధిత నిరుద్యోగులు కోరుతున్నారు.ఈ నిరవధిక దీక్షలో అల్లావుద్దీన్, శ్రీరాములు, రఫీ, నాగేంద్రుడు, నారాయణ, మౌలాలి, స్వామన్న, సన్నావుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలి.. ప్రజల మన్ననలు పొందాలి!



సరుబుజ్జిలి ప్రజా జ్యోతి నవంబర్ 26 మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 8 మంది ఎంపీటీసీ, జెడ్ పి టి సి సింగుపురపు దివ్య ల ప్రమాణ స్వీకారంశుభాకాంక్షలు తెలిపిన డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ. సరుబుజ్జిలి , నవంబర్ 19 సరుబుజ్జి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన ప్రజాప్రతినిధులు కొలువుదీరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో 8 మంది ఎంపీటీసీ సభ్యులు జడ్పిటిసి ఎస్ దివ్య బాధ్యతలు స్వీకరించారు. రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కోటి కుప్పల కృష్ణారావు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎం. పావని పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఒక్కొక్కరుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీటీసీ సభ్యులందరికీ డిసిసిబి చైర్మన్ సివ్వాల సూర్యనారాయణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన గురుతర బాధ్యత నూతన ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు.ఈ విజయం కేవలం పదవులు దక్కించుకోవడమే కాదని, ప్రజలకు మరింత బాధ్యతతో సేవలందించాల్సిన బాధ్యతను పెంచిందని అన్నారు. పదవులను అధికారానికి ప్రతీకలుగా కాకుండా ప్రజాసేవకు వేదికలుగా భావించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారి అవసరాలను గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ప్రజల ఆదరాభిమానాలు, మన్ననలు పొందేలా అంకితభావంతో పనిచేయాలని నూతన ఎంపీటీసీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు ఎంపీపీగా మాధవరం సుశీలమ్మ ఏకగ్రీవ ఎన్నిక

వైస్ ఎంపీపీగా బ్రాహ్మణకొట్కూరు ఎంపీటీసీ హేమలత



ప్రజా జ్యోతి -- నందికొట్కూరు: నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల పరిషత్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మండల పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీ) దామగట్ల ఎంపీటీసీ సభ్యురాలు మాధవరం సుశీలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ఎంపీపీగా బ్రాహ్మణకొట్కూరు ఎంపీటీసీ సభ్యురాలు హేమలత ఎన్నికయ్యారు.గురువారం నిర్వహించిన ఎంపీపీ ఎన్నిక ప్రక్రియకు టీడీపీకి చెందిన ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరయ్యారు. ఎన్నికల అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ పదవికి మాధవరం సుశీలమ్మ పేరును కొణిదెల ఎంపీటీసీ సభ్యురాలు గంగమ్మ ప్రతిపాదించగా, ఇతర ఎంపీటీసీ సభ్యులు బలపరిచారు. దీంతో ఎంపీపీగా సుశీలమ్మ ఎన్నిక ఏకగ్రీవమైంది. అనంతరం వైస్ ఎంపీపీగా హేమలతను ఎన్నుకున్నారు.ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక ప్రక్రియతో నందికొట్కూరు మండల పరిషత్‌లో నూతన నాయకత్వం ఏర్పడింది.

ప్రతి విద్యార్థిని ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

: ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శివరాజ్



గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి): ప్రతి విద్యార్థినిలు ఝాన్సీ లక్ష్మీబాయి ని ఆదర్శంగా తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జిల్లా కన్వీనర్ కేవీఆర్ శివరాజ్ అన్నారు. గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని రక్షందా జూనియర్ కళాశాలలో స్త్రీ శక్తి దివాస్ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరిం చుకొని ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులు ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి చరిత్ర ప్రతి ఒక్క విద్యార్థినికి ఆదర్శమని ప్రతి విద్యార్థి ఝాన్సీ లక్ష్మీబాయి ని స్ఫూర్తిగా తీసుకొని అడుగులు ముందు చేయాల్సిన అవసరం నేటి సమాజంలో ఉందన్నారు. మహిళలు దేనిలో తక్కువ కాదని నిరూపించడానికి ఝాన్సీ లక్ష్మీబాయి ని చూపించవచ్చని, కదనరం గంలో దిగితే వీరాధివీరుల ను సైతం మట్టి కరిపించిన చరిత తనదని, దేశభక్తిలో నా శరీరంలో ప్రతి రక్తం బొట్టు ఉన్నంతవరకు నా చేతిలో కరవాలం ఉన్నంత వరకు నా దేశానికి అడ్డంగా నిలుచుంటానని వీరోచితం గా మాట్లాడినటు వంటి వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి అని కొనయాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, చంద్రశేఖర్, ఏబీవీపీ కార్యకర్తలు సాయి, వరుణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

సవితమ్మ సహకారంతో పల్లెల ప్రగతికి ప్రణాళిక

- పరిగి మండల పరిషత్ నూతన సారథులుగా శాంతమ్మ, నాగరాజు



పరిగి: ప్రజా జ్యోతి న్యూస్: నవంబర్ 19: శ్రీ సత్య జిల్లా బ్యూరో అంజి : పరిగి మండల పరిషత్‌కు నూతన నాయకత్వం ఎంపికైంది ఎంపీపీగా కె శాంతమ్మ, వైస్ ఎంపీపీగా విట్టపల్లి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికై మండల పరిషత్ బాధ్యతలు చేపట్టారు గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో 17 మంది ఎంపీటీసీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎన్నికల ప్రక్రియ పూర్తయింది మండలంలోని గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడం తమ ప్రధాన లక్ష్యాలని నూతన నాయకత్వం వెల్లడించింది మంత్రి సవితమ్మ సహకారంతో పరిగి మండలాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎంపీపీ శాంతమ్మ తెలిపారు. వైస్ ఎంపీపీ నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములవుతానన్నారు ఎంపీపీ శాంతమ్మ భర్త కాపు సెట్ల సంజీవరాయప్ప మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంపీటీసీ సభ్యులను సన్మానించారు.

చిడుమూరు సర్పంచ్ అభ్యర్థిగా బొక్కిలి కన్నమ్మ నామినేషన్ దాఖలు

చింతూరు నవంబర్ 19 ప్రజాజ్యోతి చింతూరు మండల చిడుమూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కూటమి అభ్యర్థి బొక్కిలి కన్నమ్మ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్, భారతీయ జనతా పార్టీ మండలా అధ్యక్షుడు లక్ష్మణరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మడవి రాజు, ఎన్టీఆర్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు బట్ట సుప్రజ దేవి, ముచ్చుక శివ, టీడీపీ సెక్షన్ ఇన్‌చార్జి కుంజా బాలకృష్ణ, టీడీపీ బూత్ అధ్యక్షుడు ఉచిత మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.మూడు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల సమక్షంలో నామినేషన్



కార్యక్రమం నిర్వహించారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

– స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గురుగుబెల్లి సన్యాసమ్మ నామినేషన్ దాఖలు





పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్: పొందూరు మండలం కోటిపల్లి పంచాయతీ పరిధిలోని మజ్జిలపేట గ్రామానికి చెందిన గురుగుబెల్లి సన్యాసమ్మ (భర్త విష్ణుమూర్తి) స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో ఆమె తన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఒక్క అవకాశం కల్పించాలని, అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె కోరారు.

గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యం

గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన సచివాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభిస్తానని ఆమె తన మేనిఫెస్టోలో పేర్కొన్నారు. దల్లవలస నుంచి రైల్వే ట్రాక్ వరకు కాలువ గట్లపై మెటల్ రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలోని కాలువపై ఎస్సీ కాలనీ వద్ద ఒకటి, అసిరితల్లి వద్ద మరొకటి చొప్పున రెండు కాలినడక వంతెనలు నిర్మిస్తానని తెలిపారు.కేటీ చెరువు గట్లపై మెటల్ రోడ్డు నిర్మాణం, రెండు గ్రామాల శ్మశాన వాటికలకు సీసీ రోడ్ల ఏర్పాటు, పంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనులను పూర్తి చేయడం తన ప్రాధాన్యతలని వివరించారు. అదేవిధంగా 60 సంవత్సరాలు నిండిన అర్హులైన వారికి పింఛన్లు అందేలా కృషి చేస్తానని, జలజీవన్ మిషన్ పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికీ తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ సన్యాసమ్మ తన ఎన్నికల హామీలను ప్రజల ముందుంచారు. తనకు ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే ప్రకటించిన పనులన్నింటినీ పూర్తి చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఆమె కోరారు.

తాళ్లపూడి ఎంపీపీ గా బాధ్యతలు స్వీకరించిన నామా నాగ శంకరరాణి

వైస్ ఎంపీపీగా కల్లూరి సుబ్రహ్మణ్యం





తాళ్లపూడి, నవంబర్ 19 , ప్రజా జ్యోతి న్యూస్ తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల ప్రమాణ స్వీకార అనంతరం ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. తాళ్లపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా (ఎంపీపీగా) తాడిపూడి గ్రామానికి చెందిన కూటమి తరపు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నామా నాగ శంకరరాణిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా వైస్ ఎంపీపీగా జనసేన పార్టీకి చెందిన కల్లూ కల్లూరి సుబ్రహ్మణ్యాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరై నూతనంగా ఎన్నికైన నాగ శంకరరాణిని వైస్ ఎంపీపీ కల్లూరి సుబ్రహ్మణ్యాన్ని మరియు ఎంపీటీసీ సభ్యులను సాల్వాతో సత్కరించి అభినందనలు తెలిపి ప్రజలకు సుపరిపాలన అందించాలన్నారు టీడీపీ–జనసేన సమన్వయంతో అందరూ ఒక్కటిగా ఉండి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేర్చాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన నామా నాగ శంకరరాణి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సభ్యులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపి మండల అభివృద్ధే లక్ష్యంగా ప్రతి గ్రామ అభివృద్ధే ధ్యేయంగా అందరినీ కలుపుకుని స్వచ్ఛమైన అవినీతి లేని పాలన అందిస్తానని స్పష్టం చేశారు. వైస్ ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన కల్లూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎంపీపీతో కలిసి ఎమ్మెల్యే ఆశీస్సులతో మండలంలోని ప్రతి గ్రామంలో రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించి అభివృద్ధిని వేగవంతం చేస్తామని అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీటీసీ సభ్యులు కూడా మాట్లాడుతూ తమ గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం నిబద్ధతతో పని చేస్తామని, ఎంపీపీ, వైస్ ఎంపీపీతో సమన్వయంతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సున్నిపెంటలో టీడీపీ అరాచక పాలన

నామినేషన్ వేయనీయకుండా అడ్డుకుంటారా..??
ఎమ్మెల్యేకు దమ్ముంటే పోటీ చేసి గెలవాలి..గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా..!!
వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఫైర్..!!



నంద్యాల :నవంబర్=19 ప్రజాజ్యోతి సున్నిపెంట.. సున్నిపెంట లో టీడీపీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నంద్యాలలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సున్నిపెంట గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు నామినేషన్లు వేసేందుకు వచ్చే వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ అరాచకానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆర్ఓ కార్యాలయం చుట్టూ టీడీపీ శ్రేణులు హడావుడి సృష్టిస్తూ,ప్రత్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. నామినేషన్ వేసేందుకు వెళ్లిన తనను పోలీసులు అడ్డుకోవడమే కాకుండా దురుసుగా ప్రవర్తించారని చివరకు అరెస్టు చేసి,నంద్యాలకు తీసుకొచ్చారని తెలిపారు. పోలీసుల తీరు చూస్తుంటే ఖాకీ దుస్తుల్లో పచ్చ కండువాలు కప్పుకున్నట్లుగా ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు. డీఎస్పీ సైతం తనతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నామినేషన్లు ప్రశాంతంగా వేసుకోవచ్చని పోలీసులు చెబుతూనే మరోవైపు తనను అడ్డుకోవడం వెనుక ఆంతర్యమేమిటని నిలదీశారు.

మూడు కోట్లతో కొనుగోలు చేస్తే ప్రజాస్వామ్యం ఖూనీ కాదా..??

సున్నిపెంటలో ఏకగ్రీవం కావాలని ఎమ్మెల్యే కోరుతున్నారని ఏకగ్రీవం కోసం సహకరించాలని చెప్పడం వెనుక ఉద్దేశం ఏమిటని శిల్పా ప్రశ్నించారు.గ్రామానికి ఏమి అభివృద్ధి చేశారని ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నిలదీశారు. మూడు కోట్ల రూపాయలతో అభ్యర్థులను కొనుగోలు చేయాలనుకునే వారికి ప్రజలు తమ భవిష్యత్తును అప్పగించాలా..?? అని ప్రశ్నించారు. డబ్బుతో రాజకీయాలను శాసించాలనుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని అన్నారు.

దమ్ముంటే పోటీ చేసి గెలవాలి..రాజకీయ సన్యాసం తీసుకుంటా

ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి శిల్పా చక్రపాణిరెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. పోలీసుల అండతో,అధికార బలంతో కాకుండా ప్రజల మధ్యకు వచ్చి ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని సవాల్ చేశారు.ఎమ్మెల్యేకు నిజంగా ప్రజాబలం ఉంటే పోటీ చేసి గెలవాలని అలా గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమని ప్రకటించారు.

సున్నిపెంటకు పంచాయతీ హోదా తెచ్చింది వైఎస్సార్ ఘనతే..!!

సున్నిపెంటను గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కీలక పాత్ర పోషించారని శిల్పా తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనూ పంచాయతీ హోదా సాధనకు తాము కృషి చేశామని చెప్పారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు సున్నిపెంట అభివృద్ధికి ఏమి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

డాక్టర్‌ను సైతం భయపెట్టారు..!!

గతంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో వైఎస్సార్‌సీపీ తరఫున నామినేషన్ వేయడానికి వచ్చిన ఓ మహిళా డాక్టర్‌ను సైతం భయభ్రాంతులకు గురిచేశారని శిల్పా ఆరోపించారు. ఇప్పుడు సున్నిపెంటలోనూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.వైఎస్సార్‌సీపీ తరఫున ఒక్కరు కూడా నామినేషన్ వేయకుండా చేయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి పరిస్థితులు సృష్టిస్తున్నారని విమర్శించారు.

పోలీసుల అండతో ఎన్నికలు గెలవలేరు..!!

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు స్వేచ్ఛగా,పారదర్శకంగా జరగాలని ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసుకునే హక్కు ఉందని శిల్పా స్పష్టం చేశారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు వ్యవహరిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతుందని హెచ్చరించారు. సున్నిపెంట ప్రజలు అన్నీ గమనిస్తున్నారని,సరైన సమయంలో తమ ఓటుతో సమాధానం చెబుతారని శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత శిల్పా భువనేశ్వర రెడ్డి,న్యాయవాది రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు ఎంపీపీ గా...వడ్లాని వెంకట రమణయ్య

వైస్ ఎంపీపీ,ఎంపీటీసిల ప్రమాణ స్వీకారాలు

దువ్వూరు,నవంబరు19 (ప్రజా జ్యోతి) దువ్వూరు మండల అధ్యక్షుడుగా వడ్లాని వెంకట రమణయ్య,ఉప మండల అధ్యక్షుడిగా ఎన్నికైన అందె శ్రీనివాసులను రిటర్నింగ్ అధికారి రవిచంద్ర బాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జవహర్ బాబు గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికల నిర్వహణ ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి కూటమి మండల నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నూ తనంగా ఎన్నికైన ఎంపీపీ వడ్లాని వెంకటరమణ, వైస్ ఎంపీపీ అందె శ్రీనివాసులుకు మరియు ఎంపీటిసి లకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



వేగేశ్వరపురంలో రైతులకు ఎఫ్ఎఫ్ఎస్ విధానం పై అవగాహన





తాళ్లపూడి, నవంబర్ 19, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం రైతు సేవా కేంద్రం నందు ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్) విధానం పై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా డి ఆర్ సి ఏడిఏ జయ రామ లక్ష్మీ హాజరయ్యి మాట్లాడుతూ సబ్సిడీ ఎరువుల పంపిణీ లో పారదర్శకత పెంపొందించి నిజమైన సాగుదారులకు సకాలం లో ఎరువులు అందించాలనే ఉద్దేశ్యం తో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ ఎఫ్ డిజిటల్ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎఫ్ ఎస్ మొబైల్ అప్లికేషన్ లో రైతులు తమ ఆధార్ లేదా ఫార్మర్ ఐడి ,భూమి వివరాలు,సాగు చేసే పంటల వివరాలు నమోదు చేసి తమకు అవసరమైన ఎరువులను ముందుగానే బుక్ చేసుకోవచ్చని తెలిపారు.బుకింగ్ అనంతరం జెనరేట్ అయ్యే క్యూఆర్ కోడ్ లేదా టోకెన్ నంబరును ఎంపిక చేసుకున్న ఎరువుల కేంద్రం లో చూపించి ఈపిఓఎస్ యంత్రం ద్వారా ధృవీకరణ అనంతరం ఎరువులను పొందవచ్చని తెలిపారు.ఏవో రుచిత మాట్లాడుతూ యూరియా,డి ఏ పి,కాంప్లెక్స్ తదితర సబ్సిడీ ఎరువుల పంపిణీ లో అధిక కొనుగోళ్లు అక్రమ మళ్లింపులు ,బ్లాక్ మార్కెటింగ్ వంటి సమస్యలను అరికట్టటంతో పాటూ ఎరువుల నిల్వలు,విక్రయాలు,వినియోగం పై సమర్థవంతమైన పర్యవేక్షణకు ఈ విధానం దోహదపడుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సేవా కేంద్ర సిబ్బందికి ,సొసైటీ సిబ్బంది,ప్రైవేట్ ఎరువుల డీలర్లకు యాప్ నమోదు,రైతుల వివరాల ధృవీకరణ,ముందస్తు ఎరువుల బుకింగ్, క్యూఆర్ కోడ్ జెనరేషన్ ద్వారా విక్రయ ధృవీకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించటం జరిగింది. ఆర్ ఎస్ కె సిబ్బంది మరియు ఎరువుల డీలర్లు రైతులకు యాప్ వినియోగం పై అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని ,ఎరువుల డీలర్లు ఎరువుల నిల్వలు,విక్రయ వివరాలను సక్రమంగా నిర్వహిస్తూ రైతులకు ఎరువులు సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని ఏవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె సిబ్బంది,ఎరువుల డీలర్లు ,స్థానిక రైతులు పాల్గొన్నారు

జనసేన బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జోడి సావిత్రమ్మ భారీ ర్యాలీ



పోరుమామిళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో జనసేన పార్టీ జోరు పెంచింది. ఆ పార్టీ మద్దతుతో సర్పంచ్ బరిలో నిలిచిన రామాపురం (రామాయిపల్లె) వాసి జోడి సావిత్రమ్మకు మద్దతుగా గురువారం భారీ ఎత్తున ప్రచార ర్యాలీ నిర్వహించారు. పోరుమామిళ్ల ఎంపీటీసీ సభ్యుడు, జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్యకర్తలు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రామాయిపల్లె నుంచి మొదలైన ఈ ర్యాలీ మూలవీధి, తంబాబాయి వీధి, వైశ్య బజార్ మీదుగా సాగింది. దారి పొడవునా ‘జై జనసేన’, ‘జై పవన్ కళ్యాణ్’ అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో పోరుమామిళ్ల వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా ఎంపీటీసీ శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులతో జోడి సావిత్రమ్మను గెలిపిస్తే పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడా రాజీ పడకుండా, ప్రజల అభీష్టం మేరకు పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం నుంచి ప్రచారాన్ని మరింత ఉధృతం చేసి, ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నగరి రమణయ్య, రామాయిపల్లె సుబ్బరాయుడు, గండికోట శ్రీను, తిరుపతితో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.


ఎంపిటిసి లు, ఎంపీపీ ప్రమాణ స్వీకారం

ఎంపీపీ గా గుమ్ముూరు గిరిజమ్మ



హోలహర్వి మండలం, నవంబర్ 19,ప్రజాజ్యోతి న్యూస్:-హోలహర్వి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీలు, ఎంపీపీ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది.నూతన ఎంపీపీ ఏకగ్రీవంగా ఎన్నికైన గుమ్ముూరు గిరిజమ్మ తోపాటు మండలంలోని ఎంపిటిసి సభ్యులు సాలి సోమమ్మ , మారెన్న,ఆదామ్,సురన్న,బంగి లక్ష్మి, భారతి ,కూరవ గంగమ్మ ,వన్నూర్,వీనోద్ కూమార్ , డిపి లక్ష్మి ,నాగరాజు , ఎంపిటిసి సభ్యులు అందరినీ ఎన్నికల అధికారి, అలాగే ఎంపీడీవో వరలక్ష్మి సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, మండల కార్యాలయ సిబ్బంది. నూతన ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను పూలమాలలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఎంపికైన ఎంపిపి ,ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ తమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మండల అధికారులు కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు మండల కన్వీనర్ శ్రీధర్, మాజీ కన్వీనర్ సుధాకర్, క్లస్టర్ ఇంచార్జీ ప్రహ్లాద రెడ్డి , రాఘప్రసాద్ రెడ్డి, కృష్ణం నాయుడు,జనసేన మండల కన్వీనర్ చంద్ర,గాదిలింగ , లేపాక్షి , ప్రకాష్,ఉలిగప్ప,బెవినహాల్ గుమ్ముూర్ అనిల్ శివ కూమార్ కార్యకర్తలు ప్రజలు తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజేపి కూటమి నాయకులు పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీపీ ఎంపీటీసీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

నందవరం ఏకగ్రీవ ఎన్నికతో గ్రామాభివృద్ధికి రూ.50 లక్షల విరాళం - దేశాయ్ గురు రాజారావు



నందవరం, నవంబర్19 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో సంగీత దేశాయ్‌ను సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామాభివృద్ధికి రూ. 50 లక్షలు విరాళంగా అందజేస్తానని దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురురాజు దేశాయ్ పత్రిక ముఖంగా ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు, అన్ని పార్టీల నాయకులు రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఓటుకు డబ్బు, మద్యం ఆశించకుండా నిజాయతీగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గాలివీడు మండల అధ్యక్షరాలుగా దేరంగుల. నాగేశ్వరమ్మ ప్రమాణ స్వీకారం

నూతన బాధ్యతలు స్వీకరించిన దేరంగుల. నాగేశ్వరమ్మ గారికి నూతన ప్రజాప్రతినిధుల అభినందనలు..



అన్నమయ్య జిల్లా । రాయచోటి నియోజకవర్గం । గాలివీడు మండలం ప్రజాజ్యోతి (19-11-2026)గాలివీడు మండల పరిషత్ అధ్యక్షురాలుగా దేరంగుల. నాగేశ్వరమ్మ గారులి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు వారి సోదరులు మండిపల్లి. లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు లి హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు దేరంగుల. నాగేశ్వరమ్మ గారికి పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఆమెకు అభినందనలు తెలుపుతూ, గాలివీడు మండల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సహకారం, మార్గదర్శకత్వంలో మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా, ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.గాలివీడు మండల పరిషత్ అధ్యక్షరాలుగా బాధ్యతలు స్వీకరించిన దేరంగుల. నాగేశరమ్మ గారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

చెన్నూరు మండల మండల పరిషత్ అధ్యక్షురాలుగా బండ్ల విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా పాలగిరి సరళ ఎన్నిక ,





ప్రజా జ్యోతి చెన్నూరు నవంబర్ 19 చెన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నూతన పాలవర్గ ఎన్నికల ఎంపీటీసీ సభ్యులు ఉండగా అందులో ఉప్పరపల్లె గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు బండ్ల విజయలక్ష్మి మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. చెన్నూరు 4 ఎంపీటీసీ స్థానానికి ఎన్నికైన బుడ్డాయి పల్లె గ్రామానికి చెందిన పాలగిరి సరళ ఉపాధ్యక్షుడు ఎన్నికయ్యారు ఎన్నికల అధికారి ఆజాద్ ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు నేను మాట్లాడితే ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన వారు సమన్వయం చేసుకొని మంచి పరిపాలన సాధించాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఎన్నికైన మండల పరిషత్ అధ్యక్షురాలు, మండల ఉపాధ్యక్షులుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బండ్ల విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు పాలగిరి సరళ మాట్లాడుతూ మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఎంపిటిసి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మండలాన్ని అందరం కలిసి అభివృద్ధి పదంలో నడిపించేందుకు , అధికారులు , ప్రజాప్రతినిధుల సహకారంతో మండలంలో అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు

గొంది చంద్రయ్యకే ఎం.పి.పి,గా పట్టాభిషేకం!..

ప్రజా పరిషత్ అధ్యక్షులుగా!.. గొంది చంద్రయ్య!..



వరరామచంద్రాపురం, నవంబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి) రేఖపల్లి ఎం.పీ.టీ.సీ, స్థానంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి సోడే దినేష, వడ్డిగూడెం, ఎం.పీ.టీ.సీ, స్థానంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గొంది చంద్రయ్య, చిన మట్టపల్లి ఎం.పీ.టీ.సీ, స్థానంలో సీ.పీ.ఎం, పార్టీ అభ్యర్థి సున్నం రాజులు, ములకనపల్లి ఎం.పీ.టీ. సీ, స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బొగ్గా సంకురమ్మ, రామవరం, ఎం. పీ. టీ.సీ, స్థానంలో సీ.పీ.ఎం, అభ్యర్థి కారం సుందరయ్య, జీడిగుప్ప, ఎం.పీ. టీ.సీ, స్థానంలో జనసేన అభ్యర్థి కనుగుల హేమలత, శ్రీరామగిరి,ఎం.పీ. టీ.సీ, స్థానంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి సోడే చిరంజీవి,లు గురువారం, ఎం.పీ.డీ.వో కార్యాలయంవద్ద ఎం. పీ.టీ.సీ,లుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో వడ్డిగూడెం ఎం.పీ.టీ.సీ, స్థానంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గొంది చంద్రయ్య, ఎం.పీ.పీ,గా, రామవరం ఎం.పీ. టీ.సీ, స్థానంలో సీ.పీ.ఎం, పార్టీ అభ్యర్థి కారం సుందరయ్య, వైస్ ఎం.పీ.పీ,గా ఏకగ్రీవంగా ఎన్ను కోవటంతో, వారు ఈ మేరకు అధికారుల సమక్షంలో గొంది చంద్రయ్య, ఎం.పీ.పీ,గా, కారం సుందరయ్య వైస్ ఎం.పీ.పీ, గాప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారాల అనంతరం, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభినందనలు తెలియజేశారు. కూటమి నాయకులు ఎం.పి.పి, గా ఎన్నికైన గొంది చంద్రయ్యను, కనుగుల హేమలతను, అభినందించారు. వైస్. ఎం.పి.పి.గా ప్రమాణ స్వీకారం చేసిన కారం సుందరయ్యకు, సి.పి.ఎం, పార్టీ, నాయకులు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, (కూటమి) నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు అధికారులు ప్రజా పరిషత్ కార్యాలయంలో వారి, వారి, చాంబర్లలో నూతన ఎం.పి.పి, గొంది చంద్రయ్యను, వైస్. ఎం.పి.పి,కారం సుందరయ్యను, వారికి కేటాయించిన, సీట్లలో





ఆశీనులైన అనంతరం, ఎం.పి.డి.వో, ఇమ్మానియెల్, ఎలక్షన్ అధికారి శాలువాతో సన్మానించి సత్కరించారు.

ఎటపాక ఎంపీపీగా సోంది రామారావు

వైస్ ఎంపీపీగా గుండి జెన్నీ ఎన్నిక ఎంపీటీసీ సభ్యులుగా ఎన్నికైన వారితో ప్రమాణస్వీకారం

నూతన ప్రజాప్రతినిధులకు నాయకులు, కార్యకర్తల అభినందనలు



ఎటపాక, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): ఎటపాక మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎంపీపీగా సోంది రామారావు, వైస్ ఎంపీపీగా గుండి జెన్నీ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో విస్సాపురం స్థానం నుంచి సీపీఎం అభ్యర్థిగా సోంది రామారావు, చోడవరం స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా గుండి జెన్నీ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో గురువారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులతో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎంపీపీ, వైస్




ఎంపీపీ ఎన్నిక ప్రక్రియ చేపట్టి సోంది రామారావు, గుండి జెన్నీలను వరుసగా ఆ పదవులకు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ సోంది రామారావు, వైస్ ఎంపీపీ గుండి జెన్నీ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఎంపీపీ, వైస్ ఎంపీపీ పదవులకు ఎన్నుకున్న ఎంపీటీసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమను అభినందించిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా



కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన ఎంపీపీ సోంది రామారావు, వైస్ ఎంపీపీ గుండి జెన్నీలకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

ఆలమూరు ఎంపీపీగా సూరపురెడ్డి జయలక్ష్మి, వైస్ ఎంపీపీగా ఈదల రామారావు (రాంబాబు) ఎన్నిక.





ఆలమూరు, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):ఆలమూరు మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి లక్ష్మీ ప్రత్యూష పర్యవేక్షణలో ప్రశాంతంగా నిర్వహించారు. ఎంపీడీవో ఏ. రాజు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎంపీపీగా జనసేన పార్టీ ఆలమూరు మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య తల్లి జనసేన పార్టీకి చెందిన సూరపురెడ్డి జయలక్ష్మి, వైస్ ఎంపీపీగా టీడీపీకి చెందిన ఈదల రామారావు (రాంబాబు) ఎన్నికయ్యారు.ఇటీవల నిర్వహించిన ఎంపీటీసీ ఎన్నికల్లో చొప్పెల్ల-1 స్థానం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన సూరపురెడ్డి జయలక్ష్మి, ఆలమూరు-3 స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఈదల రామారావు విజయం సాధించారు. ఈ నేపథ్యంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో తొలుత ఎన్నికైన 21 మంది ఎంపీటీసీ సభ్యులతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికల ప్రక్రియ చేపట్టి, సూరపురెడ్డి జయలక్ష్మిని ఎంపీపీగా, ఈదల రామారావు (రాంబాబు)ను వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, వైస్ ఎంపీపీ మాట్లాడుతూ తమపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ఎన్నికను స్వాగతిస్తూ అభినందనలు తెలిపిన కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజాప్రతి నిధులు, అధికారుల సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకా లు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రమాణ స్వీకారం చేసిన 19 మంది ఎంపీటీసీ సభ్యులు:

1. పెనికేరు/కలవచర్ల -- కోన సత్య రాజేశ్వరి
2. ఆలమూరు-1 -- కముజు గణపతి
3. ఆలమూరు-2 -- సిరిగినీడి వీర పట్టాభి రామారావు
4. చెముడులంక -- పాలూరి దుర్గా భవాని
5. మడికి-1 -- సూరంపూడి లీలావతి
6. మడికి-2 -- కొత్తపల్లి చంద్రకళ
7. బడుగువానిలంక -- మందపల్లి సోమశేఖర రావు
8. సంధిపూడి -- గుత్తుల సత్య వర ప్రసాద్
9. చొప్పెల్ల-2 -- మేరేటి సాయి దుర్గ
10. చొప్పెల్ల-3 -- సింగంశెట్టి రమ్య
11. పినపళ్ల -- కోట నాగలక్ష్మి
12. నర్సిపూడి -- వడ్డీ పద్మజ
13. పెదపళ్ల -- కడలి శ్రీనివాసు
14. చింతలూరు/సూర్యారావుపేట -- బొక్కా మహాదేవుడు
15. జొన్నాడ -- వెలగల అఖిల
16. మూలస్థానం-1 -- లాలం శ్రీనివాస్
17. మూలస్థానం-2 -- వడ్డి సుందరం
18. గుమ్మిలేరు -- దొండకుల సునీల కుమారి
19. మోదుకూరు -- పల్లి మహేశ్వరరావు

నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, వైస్ ఎంపీపీతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన 19 ఎంపీటీసీ సభ్యులకు పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

విద్యావంతుడికి ఒక్క అవకాశం ఎనుముల దొడ్డి భవిష్యత్తుకు భరోసా

గ్రామాభివృద్ధికి డబ్బు ఉన్నోడు కాదు – విద్యావంతుడే కావాలి.
చదువుకున్నోడికి ఓటేస్తే – అభివృద్ధికి బాట వేసినట్టే.
తలారి రంగయ్య ఆశీర్వాదం – ప్రజల దీవెనతో సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీ కాంత ముందుకు.



కళ్యాణదుర్గం ప్రతినిధి శివ :– నవంబర్ 19, 2026,(ప్రజా జ్యోతి న్యూస్).నేడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎనుములదొడ్డి గ్రామంలో ఇప్పుడు ఒకటే చర్చ.చదువుకున్న వ్యక్తికి అవకాశం ఇస్తే గ్రామం బాగుపడుతుందని ప్రజల్లో చర్చనీయ అంశంగా మారింది.ఆ నమ్మకానికి నిలువెత్తు నిదర్శనమే వైసీపీ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీ కాంత " ఎవరూ ఈ లక్ష్మీ కాంత "లక్ష్మీ కాంత ఒక సాధారణ వ్యక్తి పేదరిక కుటుంబం నుంచి వచ్చిన సామాన్య వ్యక్తి,కష్టపడి చట్టాన్ని చదివి అడ్వకేట్ గా గుర్తింపు పొందిన వ్యక్తి.విద్యలో మరియు చట్టంలో ఆరితేరిన మనిషి గ్రామాల్లో జరుగుతున్న దుస్థితిని,ప్రజలు పడుతున్న అవస్థలను గమనించి గ్రామ అభివృద్ధి బాటల కోసం నేడు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. లక్ష్మీ కాంత ను గుర్తించి వైసీపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా ఒక్క అవకాశం కల్పించింది.అడ్వకేట్ గా చట్టం చదివిన,న్యాయం అంటే ఏమిటో తెలిసిన,చదువుకున్న యువ నాయకుడు.గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టసుఖాలు తెలిసిన మీ ఇంటి బిడ్డ. ఎనుములదొడ్డి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించే దిశగా చదువుకున్న యువ నాయకుడు లక్ష్మీ కాంత గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ముందుకు దూసుకుపోతున్నారు."ఎందుకు చదువుకున్న వ్యక్తికే ఓటు వేయాలి..?"ఓటు వేస్తే ప్రయోజనం ఏంటి....గ్రామాన్ని నడపాలంటే కేవలం డబ్బు, పలుకుబడి ఉంటే సరిపోదు.చట్టాలు తెలియాలి,ప్రభుత్వ పథకాలు తెలియాలి,అధికారులతో మాట్లాడి నిధులు తీసుకురాగలగాలి. అవన్నీ చదువుకున్న వ్యక్తికే సాధ్యం. గ్రామంలో ఏ పేదవాడికి అన్యాయం జరిగినా అండగా నిలబడతారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని చట్టబద్ధంగా ప్రతి ఇంటికి అందిస్తారు.రోడ్లు,తాగునీరు,వీధి దీపాలు,పారిశుధ్యం,స్కూల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతారు.చదువుకున్న వారితోనే గ్రామం అభివృద్ధి చెందుతుంది.ఇది కేవలం మాట కాదు,నిజం.చదువుకున్న నాయకుడు వస్తే గ్రామంలో అవినీతికి చోటు ఉండదు.ప్రతి పనిలో పారదర్శకత ఉంటుంది.యువతకు సరైన మార్గదర్శకత్వం దొరుకుతుంది. మహిళలకు భద్రత, గౌరవం దొరుకుతాయి.ఈ సందర్భంగా లక్ష్మీ కాంత మాట్లాడుతూ,వైసీపీ అధిష్ఠానం నా మీద నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను. నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయనని కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు,గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వెళ్తాను.గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే నా ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. ఎనుములదొడ్డి గ్రామ ప్రజలందరూ కులం,పార్టీ చూడకుండా గుర్తించాలని కోరారు.గ్రామ ప్రజలకు, అభిమానులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఒక్క అవకాశం ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించండి. అదేవిధంగా మన గ్రామ వార్డు సభ్యులను కూడా గెలిపించి,గ్రామాన్ని పూర్తిగా వైసీపీ కైవసం చేసుకోవడానికి సహకరించాలనీ ఆయన కోరారు.

ఒక్క అవకాశం ఇవ్వండి...

ఐదేళ్లు సేవ చేసి మీ రుణం తీర్చుకుంటా!..

నామినేషన్ దాఖలు చేసిన సర్పంచ్ అభ్యర్థి, చిక్కాల బాలకృష్ణ(బాలు)..





వరరామచంద్రాపురం, నవంబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఒక్క అవకాశం ఇవ్వండి రేఖపల్లి, పంచాయతీని, మోడల్ పంచాయతీగా, తీర్చి దిద్దుతామని రేఖపల్లి, పంచాయతీ వై.ఎస్. ఆర్, కాంగ్రెస్ పార్టీ, సర్పంచ్ అభ్యర్థి చిక్కాల బాలక్రిష్ణ, (బాలు) తన సహాచర వార్డు నెంబర్స్, స్పష్టం చేశారు. గురువారం, దశమి శుభ ఘడియలు, కావడంతో సర్పంచ్ గా, తనటీమ్ సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మీ ఇంటి అబ్బాయిగా, నన్ను ఒక్కసారి గెలిపించండి, ఐదేళ్లు సేవ చేసి రేఖపల్లి పంచాయతీని, అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రేఖపల్లి, ఎం.పి. టి.సి, గెలిపించి ఆశీర్వదించారు. వరరామచంద్రాపురం, జడ్పీ. టి.సి, ని గెలిపించి దీవెనలు అందించారు. అలా నన్నుదీవించి ఆశీర్వదిస్తే, సేవకుడిగా సేవలందిస్తానని, చెప్పారు. ఒక్క ఫోన్ చేస్తే, మీ అవసరాలకు అనుగుణంగా, వచ్చి పని చేసి రుణం తీర్చుకుంటానని సూచించారు. మీరు ఒక్కసారి వేసేఓటు ఐదేళ్లు, మీకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో వై. ఎస్. ఆర్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జడ్పీ.టి.సి, బంధం విజయ లక్ష్మి, సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య, రేఖపల్లి ఎం. పి.టి. సి, సోడి ధినేషా, వై.కా.పా, నాయకులు చీమల కాంతారావు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు హాజరయ్యారు.

అనంతగిరి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మోస్య రంజిత్ నామినేషన్ దాకాలు.



అనంతగిరి మండలం. నవంబర్ 19. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. అనంతగిరి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ముష్యా రంజిత్ గురువారం నాడు నామినేషన్ దాఖలు చేశారు.

మట్టపర్రులో వైసీపీకి భారీ షాక్. 50 కుటుంబాలవారు టిడిపిలో చేరిక



పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 19. పాలకొల్లు నియోజకవర్గంలో పరిధిలోని పోడూరు మండలం మట్టపర్రు గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరాయి. గ్రామానికి చెందిన విద్వంశెట్టి సత్యనారాయణ, దొమ్మేటి త్రిమూర్తులు, గెద్ద రామకృష్ణ, కడలి వెంకటేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరాయి. టీడీపీ లో చేరినవారిని మంత్రి నిమ్మల రామానాయుడు సాదరంగా స్వాగతించి పార్టీ కండువాలు వేశారు. పాలకొల్లు నియోజకవర్గం లో వైఎస్సార్ సీపీకి తగులుతున్న వరుస ఎదురుదెబ్బలలో కొమ్ముచిక్కాల గ్రామానికి చెందిన గుంటూరి శ్రీనివాసరాజు, వాడపల్లి బలభద్ర రాజు తదితరులు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామా నాయుడు వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు చేపడుతున్న అభివృద్ధి పనుల కు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు నూతనంగా పార్టీలో చేరిన వారు తెలిపారు. నియోజకవర్గంలో టీడీపీకి పెరుగుతున్న ప్రజా దరణకు ఈ చేరికలు నిదర్శనమని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి.

బాల్య వివాహాలు చేయడం నేరం. యస్. ఐ లతా శ్రీ

చింతూరునవంబర్ 19 ప్రజాజ్యోతి బాల్య వివాహాలు జర పటం చట్టరీత్య నేరమని పోలవరం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతా శ్రీ పేర్కొన్నారు. పోలవరం జిల్లా ఎస్పీ చక్ర వర్తి, ఎస్ డి పి ఓ ఉదయ పావని ఆదేశాల మేరకు గురు వారం చింతూరులోని జూనియర్ కళాశాల సమావేశ మంది రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బాల్యవివాహాలు జరగకముందే కనిపెట్టి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన పేర్లు గొప్పగా ఉంచబడతా యని ఆమె పేర్కొన్నారు. అలాగే విద్యార్థినిలు, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వాట్సాప్ లో వేధించినా తమకు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే సెల్ ఫోన్ వాడకం జ్ఞానాన్ని పెంచు కోవటానికి ఉపయోగించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టులో పి ఓ,పని చేస్తున్న అంగనవాడి టీచర్లతో బాల్య వివాహాలు జరగకుండా, నిరోధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడి యస్ పి ఓ,జయలక్ష్మి, చింతూరు ఎస్సై సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గాలివీడు మండల ఉపాధ్యక్షురాలుగా పురుం. శివ పార్వతి వీజీూ ప్రమాణ స్వీకారం

నూతన బాధ్యతలు స్వీకరించిన పురుం. శివ పార్వతి గారికి నూతన ప్రజాప్రతినిధుల అభినందనలు..



అన్నమయ్య జిల్లా । రాయచోటి నియోజకవర్గం । గాలివీడు మండలం ప్రజాజ్యోతి (19-11-2026) గాలివీడు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా పురుం. శివ పార్వతి గారులి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు వారి సోదరులు మండిపల్లి. లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు పురుం. శివ పార్వతి గారికి పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఆమెకు అభినందనలు తెలుపుతూ, గాలివీడు మండల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సహకారం, మార్గదర్శకత్వంలో మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా, ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలం దించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.గాలివీడు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన పురుం. శివ పార్వతి గారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతగిరి పీఠంపై వైఎస్ఆర్సీపీ జైత్రయాత్ర..

సస్పెన్స్‌కు తెర.
ఎంపీపీగా సిరగం భిమల ఏకగ్రీవ ఎన్నిక.



ఎన్నో రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. అనంతగిరి మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) పీఠం వైఎస్ఆర్సీపీ వశమైంది. అనంతగిరి మండలంలో 14. ఎం.పీ.టీ.సీ స్థానాలు ఉండగా మొత్తం స్థానాలను కైవసం చేసుకుని వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ అభ్యర్థి సిరగం భిమల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉప మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా కోటపర్తి ఎర్రయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం రిటర్న్ అధికారి ఎస్ స్వామి నాయుడు చేతుల మీదుగా అధికారికంగా నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వామి నాయుడు ఎంపీడీవో ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో మొదటి సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీతంగా మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు

ఎంపీపీ ఈదురుకు కృష్ణపట్నం ఆలయాల పాలకమండలి ఆత్మీయ సన్మానం.



ముత్తుకూరు, నవంబర్ 19(ప్రజా జ్యోతి) ఎంపీపీ ఈదురు రామ్మోహన్ రెడ్డికి కృష్ణపట్నం ఆలయాల పాలకమండలి గురువారం ఆత్మీయంగా సన్మానం చేసింది. ఎంపీపీ గా పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు తో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసి గజమాలవేసి సాలువ కప్పి సన్మానించారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో తమ గ్రామ అభివృద్ధికి విధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ముగతి సర్పంచ్ అభ్యర్థిగా గొల్ల నాగలక్ష్మి నామినేషన్



నందవరం, నవంబర్ 19 (ప్రజా జ్యోతి): నందవరం మండల పరిధిలో ని ముగతి గ్రామ పంచాయతీ వైఎస్సార్‌సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గొల్ల నాగలక్ష్మి, గురువారం గ్రామ సచివాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీవ్ రెడ్డి, ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్ గా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గ్రామ మాజీ సర్పంచ్ విరుపాక్షి రెడ్డి, జి. పురుషోత్తం రెడ్డి, జి రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

రేపల్లె, నగరం ఎంపీపీల ప్రమాణ స్వీకారాల్లో మంత్రి అనగాని సత్యప్రసాద్

నూతన ఎంపీపీలకు అభినందనలు. గ్రామాల అభివృద్ధికి సమష్టి కృషి చేయాలని పిలుపు



బాపట్ల నవంబర్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) రేపల్లె, నగరం మండల పరిషత్‌లకు నూతన నాయకత్వం కొలువుదీరింది. నూతన ఎంపీపీల ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీపీలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.రేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో కోపనాతి రాజశేఖర్ నూతన ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేయగా, నగరం మండల అభివృద్ధి కార్యాలయంలో మోర్ల స్వరూప రాణి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ రెండు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని నూతన ఎంపీపీలను అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రేపల్లె, నగరం మండలాలను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు.నూతన ఎంపీపీల నాయకత్వంలో మండలాల అభివృద్ధికి నూతన దిశానిర్దేశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సాలూరు ఎంపీపీగా బి జోగారావు పాచిపెంట ఎంపీపీగా జి యుగంధర్ ఏకగ్రీవ ఎన్నిక





ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు; సాలూరు మండల పరిషత్ వైస్ ఎంపీపీ గా ఎన్నుకున్నారు పాచిపెంట మండలం తెలుగుదేశం పార్టీ పది స్థానాల్లో ఎంపీటీసీలు విజయం సాధించారు నాలుగు స్థానాల్లో వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు విజయం సాధించారు గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు తెలుగుదేశం పార్టీ పదిమంది ఎంపీటీసీలు మాతుమూరు సెగ్మెంట్ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంపిటిసిగా గూడెపు యుగంధర్ గెలుపొందారు ఎంపీపీగా గూడెపు యుగంధర్ ను ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పాచిపెంట టు సెగ్మెంట్ తెలుగుదేశం అభ్యర్థిగా సాలూరు వెంకటలక్ష్మి ఎంపీటీసీగా గెలుపొందారు ఆమెను మండల ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నికలకు గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి హాజరయ్యారు ఆమె సమక్షంలో సభ్యులు అంతమంది ఎంపీపీని జోగారావు వైస్ ఎంపీపీ డొంక అన్నపూర్ణమ్మ ఎన్నుకున్నారు సంధ్యారాణి ఎంపీటీసీలు అంతమందికి అభినందనలు తెలిపారు ఎటువంటి మంచినీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు

నంద్యాల మండలం ఎంపీపీగా వీ శివ లలిత ప్రమాణ స్వీకారం... కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి...



నంద్యాల:నవంబర్=19 ప్రజాజ్యోతి నంద్యాల మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఎం శివ లలిత వైస్ ఎంపీపీగా దేరెడ్డి బాలచంద్రారెడ్డి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుగుణ శ్రీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ లకు శుభాకాంక్షలు తెలిపారు.నంద్యాల మండలాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీపీ,వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలకు తెలియజేశారుఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి నంద్యాల వైసిపి మండల అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మ కోట పంచాయితీ సర్పంచ్ అభ్యర్థినిగా కొర్ర కొండమ్మ.



అనంతగిరి మండలం. నవంబర్ 19. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంత గిరి మండలం. గుమ్మకోట పంచాయతీ సర్పంచ్ పోటీ అభ్యర్థినిగా కొర్ర కొండమ్మ గురువారం నాడు నామినేషన్ దాఖలు పరిచారు. కొర్ర కొండమ్మ గతంలో ఎం.పీ.టీ.సీగా ప్రజలకు సేవలు అందించారు.

ప్రజాసేవే లక్ష్యం... గ్రామ అభివృద్ధే ధ్యేయం!

స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా
బరిలో బొమ్మన మద్దిలేటి రెడ్డి



ప్రజా జ్యోతి -- నందికొట్కూరు జూపాడు బంగ్లామండల పరిధిలోని బన్నూరు గ్రామంలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బొమ్మన మద్దిలేటి రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనే ప్రధాన లక్ష్యాలుగా ఎన్నికల బరిలోకి దిగినట్లు ఆయన తెలిపారు.అధికారం కోసం కాకుండా ఆత్మగౌరవం కోసం, పదవుల కోసం కాకుండా ప్రజాసేవ కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు.అలాగే గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం, యువతను ప్రోత్సహించడం, మహిళలకు సముచిత గౌరవం కల్పించడం, వృద్ధులు, పేదల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపడం తన ప్రధాన లక్ష్యాలని వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “అధికారం కోసం ఆశపడితే ఏదో ఒక పార్టీ నీడలో ఉండేవాడిని. కానీ ఆత్మగౌరవం కోసం, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగాను” అని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం, సహకారంతో బన్నూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ఆకాంక్ష అని బొమ్మన మద్దిలేటి రెడ్డి పేర్కొన్నారు.

కొణిదెల సర్పంచ్ బరిలోకి సాలె కిరణ్ కుమార్


ఇన్నాళ్లు తెరవెనుక రాజకీయ చక్రం తిప్పిన నేత..

ఈసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి!



ప్రజా జ్యోతి -- నందికొట్కూరు: నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకోబోతోంది. ఇన్నాళ్లూ తెరవెనుక ఉంటూ రాజకీయ వ్యవహారాలను నడిపించిన సాలె కిరణ్ కుమార్ ఈసారి ప్రత్యక్ష రాజకీయ పోరుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొణిదెల గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేయాలనే ఆలోచనతో ఆయన ముందుకు రావడం గ్రామ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.సాలె కిరణ్ కుమార్‌కు గ్రామంలో రాజకీయంగా మంచి పరిచయాలు ఉన్నాయి. గతంలో శ్రీశ్రీ చంద్రమౌలేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తగా బాధ్యతలు నిర్వహించి, ఆలయ కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు గ్రామ రాజకీయాల్లోనూ చురుకైన పాత్ర పోషిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ముఖ్యంగా గతంలో జరిగిన మాజీ సర్పంచ్ ఎన్నికలు, ఎంపీటీసీ ఎన్నికల సమయంలో అభ్యర్థుల వెనుక ఉంటూ ఎన్నికల వ్యూహాలు, ప్రచార కార్యక్రమాలు, రాజకీయ సమీకరణాలను దగ్గరుండి పర్యవేక్షించిన అనుభవం ఆయనకు ఉంది. అభ్యర్థుల విజయానికి తెరవెనుక కీలకంగా పనిచేస్తూ రాజకీయ వ్యవహారాల్లో తనదైన ముద్ర వేశారు.ప్రస్తుతం మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకట్ రెడ్డి, జనార్దన్ రెడ్డిలకు ముఖ్య అనుచరుడిగా కొనసాగుతూ రాజకీయ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇన్నాళ్లూ ఇతరుల విజయాల కోసం తెరవెనుక పనిచేసిన ఆయన ఇప్పుడు తన రాజకీయ భవిష్యత్తును తానే నిర్ణయించుకోవాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇప్పటివరకు ఇతర అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు రచించిన కిరణ్ కుమార్.. ఈసారి తన గెలుపు కోసం ప్రజాక్షేత్రంలోకి దిగేందుకు సిద్ధమవుతుండటం ఆసక్తికరంగా మారింది. తెరవెనుక రాజకీయ అనుభవం, నాయకులతో ఉన్న పరిచయాలు, గ్రామస్థులతో ఉన్న సంబంధాలు ఆయనకు ఎంతవరకు కలిసివస్తాయన్నది ఇప్పుడు చర్చనీయాంశం.ఇతరుల గెలుపు కోసం పనిచేసిన నాయకుడు.. ఇప్పుడు తన గెలుపు కోసం బరిలోకి దిగితే కొణిదెల గ్రామ ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారు? తెరవెనుక రాజకీయ అనుభవం ప్రత్యక్ష ఎన్నికల్లో విజయంగా మారుతుందా? అన్నది వేచి చూడాలి.

“దశమి”గురువారం ప్రమాణ స్వీకారం!.. వరరామచంద్రాపురం,ఎం.పి.పి.గా,గొంది చంద్రయ్య!..



వరరామచంద్రాపురం, నవంబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి) సస్పెన్స్ కి తెరపడింది. గత పది రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలకు, సెక్ పడింది. అందరూ ఊహించినట్లే, వడ్డిగూడెం, ఎం.పి.టి. సి,గా విజయం సాధించిన గొంది చంద్రయ్యకే, ఎం.పి.పి.గా అవకాశం దక్కింది. సీనియారిటీకే పట్టంకట్టారు. గొంది చంద్రయ్యకు ఏకగ్రీవం కావడంతో కార్యకర్తలు సంభారాలు చేసుకున్నారు. మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు, వివిధ పార్టీల నాయకులు, అభినందనలు తెలియజేశారు.
పార్టీలకు అతీతంగా ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండైన విగ్రహం, ఎం.పి.పి, హోదాకు సరైన వ్యక్తిత్వం, రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించడంలో తనకు ప్రత్యేకమైన స్టైల్ ఉన్న సీనియర్ నాయకులు గొంది చంద్రయ్య, నేడు హార్షద్వానాల మధ్య లాంఛనంగా మండల ప్రజా పరిషత్, అధ్యక్షులుగా గురువారం,ప్రమాణ స్వీకారం చేశారు.

అనంతగిరి ఎం.పీ.టీ.సీగా చిట్టం మురళి ప్రమాణ స్వీకారం.



అనంతగిరి మండలం. నవంబర్ 19. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. భారత రాజ్యాంగంపై విశ్వాసం.. ప్రజాసేవకు అంకితభావంతో బాధ్యతల స్వీకారం.అనంతగిరి మండల ప్రజా పరిషత్‌లోని అనంతగిరి ప్రాదేశిక నియోజకవర్గ సభ్యునిగా ఎన్నికైనచిట్టం మురళి అధికారికంగా గురువారం నాడు ఎం.పీ.టీ.సీ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆయన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటానని, భారతదేశ సార్వభౌమత్వం, సమగ్రతను కాపాడుతానని, తనకు అప్పగించిన బాధ్యతలను శ్రద్ధాసక్తులతో, నిష్పక్షపాతంగా నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేశారు.ఎన్నికల్లో ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని గౌరవిస్తూ, అనంతగిరి ప్రాదేశిక నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, విద్య, గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చిట్టం మురళి తెలిపారు.

బారీ జనసమూహం మధ్య హటహసంగా నామినేషన్లు

కంపమల్ల సర్పంచ్ బరిలో టిడిపి పార్టీ సూరా సుస్మిత్ రెడ్డి

గ్రామంలోని ప్రతి వీధి సమస్యపై అవగాహన.. ప్రజలకు అందుబాటులోది

ఉండే నాయకుడిసూరాసురేష్ రెడ్డి సతీమణి సుస్మిత్ రెడ్డి



కోవెలకుంట్ల:నవంబర్ =19 ప్రజాజ్యోతి కంపమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో టిడిపి పార్టీ నాయకుడు సూరా సురేష్ రెడ్డి సతీమణి సూరా సుస్మిత్ రెడ్డి నిలిచారు గ్రామంలోని ప్రతి ప్రాంతం, ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగిన వ్యక్తిగా ఆయనకు స్థానికంగా గుర్తింపు ఉంది. గ్రామంలో ఎక్కడ రోడ్డు సమస్య ఉంది? ఏ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది? ఏ కాలనీలో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయి? ఎక్కడ వీధిలైట్లు పనిచేయడం లేదు? ఏ ప్రాంతంలో విద్యుత్ లీకేజీ సమస్య ఉంది? ఎక్కడ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది? అనే అంశాలపై సుస్మిత్ రెడ్డి భర్తా కు స్పష్టమైన అవగాహన ఉందని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్లడం కాకుండా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పెండ్లిండ్లు సుభకార్యాలుకుగాని అదూకోవడంలో ముందుడి వ్వక్తులుగా మంచి పేరున్న కుటుంబం గ్రామంలో ప్రతి సమస్య పరిస్కరించి కృషి చేయాలనే ఆలోచనతో భార్య భర్తలు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.కంపమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని కాలనీలకు సమాన ప్రాధాన్యత కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, వీధిలైట్లు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడమే తన లక్ష్యంగా ముందుకు సాగాలని భావిస్తున్నట్లు సమాచారం.గ్రామంలోని ప్రతి వీధి సమస్యపై అవగాహన ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందిన సూరా సురేష్ రెడ్డి సతీమణికి . సర్పంచ్‌గా అవకాశం వస్తే కంపమల్ల అభివృద్ధికి ఎలాంటి మార్పులు తీసుకొస్తారో వేచి చూడాలి!

నందవరం ఎంపీపీ గురజాల చార్లెస్, వైస్ ఎంపీపీ గొల్ల రాధమ్మ ప్రమాణ స్వీకారం



నందవరం,నవంబర్ 19(ప్రజా జ్యోతి): మండల పరిషత్ అధ్యక్షులు గా(ఎంపీపీ) గురుజాల చార్లెస్, వైస్ ఎంపీపీ గా పొనగలదిన్నె గొల్ల రాధమ్మ ప్రమాణస్వీకార కార్యక్రమం మండల కార్యాలయ భవనంలో రిటర్నింగ్ అధికారి శ్రీనాథ్ రెడ్డి, ఎంపీడీవో పుల్లయ్య ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది.అనంతరం ఎంపీపీ వైస్ ఎంపీపీల,15 మంది ఎంపీటీసీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం టిడిపి కార్యకర్తలు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాల ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకారం





నూతన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ఎమ్మిగనూరు, నవంబర్ 19(ప్రజా జ్యోతి): ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాల్లో నిర్వహించిన ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మూడు మండలాలకు నూతనంగా ఎన్నికైన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలకు శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల

వివరాలు:ఎమ్మిగనూరు మండలం

ఎంపీపీ: శ్రీమతి కె. పుష్పావతి -- కె. తిమ్మాపురం

వైస్ ఎంపీపీ: శ్రీమతి షేక్ రసూల్ బీ -- కోటేకల్-1

నందవరం మండలం

ఎంపీపీ: శ్రీ చార్లెస్ -- గురుజాల

వైస్ ఎంపీపీ: శ్రీమతి గొల్ల రాధమ్మ సుజాత -- పొనకలదిన్నె

గోనెగండ్ల మండలం

ఎంపీపీ: కుమారి నందవరం మౌనిక -- పెద్దమరివీడు

వైస్ ఎంపీపీ: శ్రీ అచ్చుగట్ల ఫక్రుద్దీన్ -- గోనెగండ్ల-5

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలోని అన్ని ఎంపీటీసీ ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే బీవీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, ప్రొసీడింగ్ అధికారులు, ఎంపీడీవోలు, టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బేతంచర్ల ఎంపీపీ పీఠం సుమలతకు!

వైస్ ఎంపీపీగా నాగార్జున చౌదరి ఏకగ్రీవ ఎన్నిక నూతన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే కోట్ల అభినందనలు

తొలుత ఎంపీటీసీల ప్రమాణ స్వీకారం.. అనంతరం నూతన పాలకవర్గం ఎంపిక





బేతంచర్ల:నవంబర్19,(ప్రజా జ్యోతి) బేతంచర్ల మండల పరిషత్‌లో నూతన పాలకవర్గం కొలువుదీరింది. మండల పరిషత్ అధ్యక్షురాలిగా సుమలత, ఉపాధ్యక్షుడిగా నాగార్జున చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తొలుత నూతన ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకారం, అనంతరం ఎంపీపీ, ఉపాధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు.రిటర్నింగ్ అధికారి బషీరున్నిసా బేగం ఆధ్వర్యంలో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఫజుల్ రహిమాన్ నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికలో ఎంపీటీసీ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయం మేరకు సుమలత ఎంపీపీగా, నాగార్జున చౌదరి వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారు. దీంతో బేతంచర్ల మండల పరిషత్‌కు నూతన పాలకవర్గం ఏర్పాటైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి నూతనంగా ఎన్నికైన ఎంపీపీ సుమలత, వైస్ ఎంపీపీ నాగార్జున చౌదరికి అభినందనలు తెలియజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షిం చారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య జెడ్పిటిసి పోలూరు రాఘవరెడ్డి, అడ్వకేట్ భాస్కర్ రెడ్డి కోలుమల పల్లె పాల శేఖర్, ఉన్నం సుధాకర్ జాకిరిల్ల బేగ్, తిరుమలేశ్ చౌదరి, టిడిపిాయకులు లోకనాథ్, లోకేష్ గౌడ్,వారల రాముడు ,లొడ్డ రామమద్దయ్య ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీలకు అభినందనలు తెలిపారు.

పోడూరు ఎంపీపీగా దొంగ సూర్యప్రసాద్ ప్రమాణ స్వీకారం

వైస్ ఎంపీపీగా నాగరాజు బదరీ నారాయణరాజు.

అభినందించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.

పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 19. పోడూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఎంపీపీ ఎన్నికలలో మండల పరిషత్ అధ్యక్షునిగా పోడూరు-2 ఎంపీటీసీ దొంగ సూర్య ప్రసాద్ (గుమ్ములూరు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ఎంపీపీ గా కొమ్ముచిక్కాల ఎంపీటీసీ నాగరాజు బదరి నారాయణరాజు (బీజేపీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికను మండల ప్రత్యేక అధికారి వి వాణి శైలజ నిర్వహించగా ఎంపీపీ పేరును ఇద్దరు టీడీపీ ఎంపీటీసీలు ప్రతిపాదించగా ఒక్క వైస్సార్సీపీ ఎంపీటీసీ తప్ప మిగిలిన ఎంపీటీసీలు బలపరిచారు. వైస్ ఎంపీపీ పేరును ఇద్దరు జనసేన ఎంపీటీసీలు ప్రత్తిపాదించగా ఒక్క వైస్సార్సీపీ ఎంపీటీసీ తప్ప మిగిలిన ఎంపీటీసీలు బలపరిచారు. తొలుత పోడూరు మండలంలోని 16 గ్రామాల నుండి ఎన్నికైన 19 మంది ఎంపీటీసీలచే మండల ప్రత్యేక అధికారి వి. వాణి శైలజ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎంపీపీ వైస్ ఎంపీపీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారం ఎన్నికల కార్యక్రమంలో తెలుగుదేశం ఎంపీటీసీలు 13 మంది జనసేన ఎంపీటీసీలు నలుగురు బిజెపి ఎంపిటిసి ఒకరు వైస్సార్సీపీ ఎంపీటీసీ ఒకరు ప్రమాణస్వీకారం చేసి ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఎంపీపీ గా ఎన్నికైన దొంగ సూర్య ప్రసాద్ ను వైస్ ఎంపీపీ గా ఎన్నికైన నాగరాజు బదరి నారాయణరాజును అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో కూటమి ఎంపీటీసీలు 18 మందికి విజయం చేకూర్చిన మండల ప్రజానీకాన్ని అభినందిస్తున్నానన్నారు. అదేవిధంగా కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నాయకులకు కార్యకర్తలను అభినందించారు. మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఎంతో ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించ ఎన్నికల అధికారులను పోలీస్ అధికారులను సిబ్బందిని ప్రభుత్వం తరఫున అభినందిస్తున్నామన్నారు. పోడూరు మండలం జడ్పిటిసి గా ఎన్నికైన దాసరి మిస్సమ్మను ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని అభినందించి సత్కరించారు. ఎంపీపీ దొంగ సూర్య ప్రసాద్ ఎంపీటీసీలందరినీ అభినందించి సముచిత రీతిన సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొంగ సూర్యప్రసాద్ మాట్లాడుతూ ఎంపిటిసిగా నిలవడానికి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకరించిన మండల కూటమి నాయకులకు అదే విధంగా ఎంపీటీసీ గా విజయం చేకూర్చిన పోడూరు-2 ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిషత్ ను అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేయడానికి మంత్రి, ఎమ్మెల్యేల సహకారం తీసుకుంటామని ఎంపీటీసీలు,మండల శాఖ అధికారులు, సిబ్బంది తోడ్పాటుతో ముందుకు తీసుకువెళ్తానన్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీటీసీలను మండలంలోని ఆయా గ్రామాల నుండి వచ్చిన కూటమి నాయకులు పూలమాలలతో అభినందించారు. మండల ప్రత్యేక అధికారి వి శైలజా వాణి ఎంపీడీవో బి మంగ కుమారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అట్టహాసంగా ఎంపీపీ ఎన్. మౌనిక ప్రమాణ స్వీకారం



గోనెగండ్ల, నవంబర్ 19(ప్రజా జ్యోతి): గోనెగండ్ల మండల పరిషత్ అధ్యక్షురాలిగా(ఎంపీపీ గా) ఎన్.మౌనిక ప్రమాణస్వీకార కార్యక్రమం మండల కార్యాలయ భవనంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీవీ జయానాగేశ్వరరెడ్డి హాజరయ్యారు ఎంపీడీవో మణి మంజరి,ఎంపీటీసీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎంపీపీ వైస్ ఎంపీపీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య భారీ ఎత్తున గోనెగండ్ల మండల ప్రజలు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మరియు పెద్దమరివీడు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

రెండవ రోజు సర్పంచ్ 46, వార్డు సభ్యుల 245 నామినేషన్లు దాఖలు



నందవరం, నవంబర్ 19 (ప్రజా జ్యోతి): పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియా భాగంగా గురువారం నందవరం మండలంలో రెండవ రోజు నామినేషన్ దాఖలయ్యాయి. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు అభ్యర్థులు 46, వార్డు సభ్యుల స్థానాలకు 245 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించారు. అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీవో పుల్లయ్య, తహశీల్దార్ అబ్జా వహాబ్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల కేంద్రా వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

రాయణపేట సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థి తెల్లం నాగరాజు



పంచాయతీ సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యం

యువత, మహిళలు, పేదల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం

ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తా

ఎటపాక, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): పోలవరం జిల్లా, ఎటపాక మండలం రాయణపేట పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో యువకుడు, విద్యావంతుడు, ప్రజలకు సుపరిచితుడైన తెల్లం నాగరాజు స్వతంత్ర అభ్యర్థిగా నిలుస్తున్నారు. పంచాయతీని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా తెల్లం నాగరాజు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆదరాభిమానాలు, ఆశీస్సుల తో ముందుకు సాగుతున్నానని తెలి పారు. రాయణపేట పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

పంచాయతీలో ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

యువతకు ప్రోత్సాహం.. మహిళలకు అండ

గ్రామ అభివృద్ధిలో యువతను భాగస్వాములను చేస్తూ వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తానని నాగరాజు పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ కలుపుకొని పంచాయతీ అభివృద్ధికి కృషి చేయడమే తన అభిమతమని స్పష్టం చేశారు.

సేవ చేయాలనే సంకల్పంతో స్వతంత్ర పోటీ

ఎలాంటి పదవీ వ్యామోహం లేకుండా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెల్లం నాగరాజు తెలిపారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. రాయణపేట పంచాయతీ అభివృద్ధికి తనకు ఒక అవకాశం కల్పించి, ఆదరించి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు.

కంబదూరు ఎంపీపీ గా దేకు తిమ్మక్క.. వైస్ ఎంపీపీ గా గొల్ల దేవేంద్ర ప్రమాణ స్వీకారం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన నూతన ప్రజాప్రతినిధులు





కంబదూరు నవంబర్:19(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు మండల పరిషత్ అధ్యక్షురాలిగా తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఖరారు చేసిన అభ్యర్థి దేకు తిమ్మక్క గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా దేవేంద్రతో పాటు నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు. ఎంపీపీ ఎన్నిక సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన ప్రజాప్రతినిధులు ప్రజాసేవకు అంకితమై పనిచేస్తామని, మండల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీపీ దేకు తిమ్మక్క, వైస్ ఎంపీపీ దేవేంద్ర, ఎంపీటీసీ సభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును కలిసి తమకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే సహకారంతో కంబదూరు మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారంతో కంబదూరు మండల పరిషత్‌లో నూతన పాలనా బాధ్యతలు ప్రారంభమయ్యాయి.

త్యాగాల పునాదులపై ధనబలపు రాజ్యాలు!

-కార్యకర్తల కన్నీళ్లకు విలువ లేదా? రాజకీయాల్లో అమ్ముడుపోతున్న పదవులు.. కనుమరుగవుతున్న విలువలు!లి
-సమకాలీన రాజకీయ విలువల పతనంపై ప్రత్యేక విశ్లేషణ పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని, కేసులు మోసిన నిజాయితీపరులకు గుర్తింపు కరువు!
- జండా మోసిన కార్యకర్తలకు అన్యాయం.. అధికారం రాగానే ధనవంతులకు పెద్దపీట! అధిష్టానాలకు, క్షేత్రస్థాయి కార్యకర్తలకు మధ్య అడ్డుగోడగా మారుతున్న మధ్యవర్తుల కోటరీ!
నకిలీ సర్వేలు తప్పుడు నివేదికలు నోట్ల కట్టల మాయాజాలంలో కనుమరుగవుతున్న అసలైన జనబలం! ఆత్మగౌరవం కోసం తిరుగుబాటు బాట పడుతున్న క్షేత్రస్థాయి నాయకులు!
కార్యకర్తల త్యాగాలను గుర్తించకపోతే భవిష్యత్తులో పార్టీల మనుగడకే ప్రమాదమా?రక్తం ధారపోసి పార్టీని నిర్మిస్తే.. నోట్ల కట్టలతో వచ్చినవారు అధికార పీఠాలను అధిరోహిస్తున్నారా?
రక్తం ధారపోసి, చెమట చిందించి మేము పునాదులు తవ్వితే.. రంగురంగుల కోటు వేసుకుని ఎవరో వచ్చి మేడపై కూర్చున్నారు!
జెండా కర్ర మోసిన మా భుజాలకు గాయాలే మిగిలితే.. నోట్ల కట్టలు తెచ్చిన కొత్త ముఖాలకు పూలదండలు పడ్డాయి!"

హిందూపురం : ప్రజా జ్యోతి నవంబర్ (19)బ్యూరో : జిల్లెడు గుంట అంజి గతంలో జరిగిన ప్రస్తుత గ్రామీణ రాజకీయాలకు సన్నద్ధం పడుతున్న రాజకీయాల విషయాలపై విశ్లేషిస్తూ ఈ క్రింది విధంగా మాట్లాడారు రాజకీయాల్లో నేడు వినిపిస్తున్న క్షేత్రస్థాయి కార్యకర్తల ఆవేదనకు ఈ మాటలు అద్దం పడుతున్నాయి ఒక రాజకీయ పార్టీ పుట్టి ఎదిగి మహావృక్షంగా మారడం వెనుక వేలాది మంది సామాన్య కార్యకర్తల జీవితాలు వారి కుటుంబాల త్యాగాలు దాగి ఉంటాయి పార్టీ జెండాను భుజాన మోసిన రోజు నుంచి అధికారం అందుకునే వరకు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలే ఏ రాజకీయ శక్తికైనా అసలైన బలం కానీ నేటి రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే కార్యకర్తల త్యాగాలకు తగిన గుర్తింపు లభిస్తోందా? లేక ధనబలం పలుకుబడి మధ్యవర్తుల సిఫార్సులకే ప్రాధాన్యత పెరుగుతోందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి

ఒక కార్యకర్త త్యాగం వెనుక కుటుంబం కన్నీటి గాథ!

ఒక సామాన్య కార్యకర్త రాజకీయాల్లోకి వచ్చేది కేవలం పదవుల కోసం కాదు. తన ప్రాంతానికి ఏదో చేయాలనే తపనతో తాను నమ్మిన సిద్ధాంతం గెలవాలనే ఆశయంతో రాజకీయ ప్రయాణం ప్రారంభిస్తాడు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి ఆందోళనలో ముందుంటాడు ప్రత్యర్థుల దాడులను ఎదుర్కొంటాడు కేసుల్లో చిక్కుకుని పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరుగుతాడు ఈ ప్రయాణంలో తన వ్యాపారాలను ఉద్యోగాలను సైతం కోల్పోతాడు పిల్లల చదువుల కోసం ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న ఆస్తులను అమ్ముకుని పార్టీ కార్యక్రమాలకు ఖర్చు చేస్తాడు ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా బయట పార్టీ పరువు నిలబెట్టేందుకు తన జేబులోని చివరి రూపాయిని సైతం వెచ్చిస్తాడు అయినా ఏదో ఒకరోజు తమ కష్టానికి గుర్తింపు వస్తుందని తమకూ ఒక అవకాశం దక్కుతుందని ఆశగా ఎదురుచూస్తాడు కానీ ఎన్నికల సమయం వచ్చేసరికి అతని ఆశలు ఆవిరవుతున్నాయనే ఆవేదన క్షేత్రస్థాయిలో వ్యక్తమవుతోంది కష్టకాలంలో జెండా మోసిన కార్యకర్తలను పక్కనపెట్టి పార్టీ కోసం గతంలో పెద్దగా పనిచేయని ఆర్థికంగా బలమైన వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి కష్టకాలంలో కాడి మోసిన ఎద్దును పక్కనపెట్టి పండగ పూట ముస్తాబులు చేసి గుర్రానికి పట్టం కడితే ఆ ఎద్దుకు ఎంత బాధ అవుతుందో ఎవరికి అర్థమవుతుంది

అధిష్టానాలకు కార్యకర్తలకు మధ్య అడ్డుగోడగా మధ్యవర్తుల కోటరీ!

చాలా సందర్భాల్లో పార్టీ అధిష్టానాలు క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే ఉంటాయి అయితే అధిష్టానానికి కార్యకర్తలకు మధ్య వారధిగా ఉండాల్సిన కొందరు నాయకులే అడ్డుగోడలుగా మారుతున్నారనే ఆరోపణలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆర్థికంగా బలమైన వ్యక్తులకు ప్రాధాన్యత కల్పిస్తూ నిజమైన కార్యకర్తల పరిస్థితిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లకుండా చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి క్షేత్రస్థాయిలో ప్రజాదరణ ఉన్న వ్యక్తుల గురించి ప్రతికూల నివేదికలు అందించడం ఆర్థికంగా బలమైన వ్యక్తులకు అనుకూలంగా పరిస్థితులను చిత్రీకరించడం వంటి పరిణామాలు పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి అధిష్టానానికి నిజాలు చేరకుండా మధ్యలోనే అడ్డుకునే వ్యక్తులు ఉంటే పార్టీ కోసం పనిచేసిన సామాన్య కార్యకర్త తన గోడును ఎవరికి చెప్పుకోవాలి? కంచే చేను మేస్తే పంటను కాపాడేది ఎవరు?

నకిలీ సర్వేలు.. తప్పుడు నివేదికలు.. ధనబలానికి అనుకూలంగా రాజకీయ సమీకరణాలు!

ఈ నేటి రాజకీయాల్లో సర్వేలు నివేదికలు కీలక పాత్ర పోషిస్తున్నాయి అయితే కొన్ని సందర్భాల్లో సర్వేల పేరుతో వాస్తవ పరిస్థితులను వక్రీకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్న నిజాయితీపరుడైన కార్యకర్తకు ఆర్థిక స్థోమత లేదని ఎన్నికల్లో ఖర్చు పెట్టలేడని ఆయనకు అవకాశం ఇస్తే గెలుపు కష్టమని అధిష్టానానికి చెప్పడం ఒకవైపు జరుగుతుంటే.. మరోవైపు క్షేత్రస్థాయిలో అంతగా పరిచయం లేని ఆర్థికంగా బలమైన వ్యక్తులకు అనుకూలంగా నివేదికలు అందిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యల్లో పాలుపంచుకున్న వ్యక్తుల కంటే ఆర్థికంగా బలమైన వ్యక్తులకే అవకాశాలు దక్కుతున్నాయనే అభిప్రాయం కార్యకర్తల్లో బలపడుతోంది నిజమైన కార్యకర్త అధిష్టానాన్ని కలవాలని ప్రయత్నించినా మధ్యవర్తుల అనుమతులు పరిచయాలు సిఫార్సుల వ్యవస్థను దాటలేకపోతున్నాడనే ఆవేదన కనిపిస్తోంది నోట్ల కట్టల శబ్దం ముందు కార్యకర్తల ఆక్రందనలు వినిపించక పోతే.. అధిష్టానానికి క్షేత్రస్థాయి వాస్తవాలు ఎలా తెలుస్తాయి?

తిరుగుబాటు వెనుక పదవుల ఆశ కాదు.. ఆత్మగౌరవ పోరాటం!

ఇలాంటి పరిస్థితుల్లో కొందరు నిజాయితీపరులైన కార్యకర్తలు రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారనే పరిణామాలు రాజకీయంగా చర్చనీయాంశమవుతున్నాయి బయటి నుంచి చూసేవారికి ఇది క్రమశిక్షణా రాహిత్యంగా కనిపించవచ్చు పార్టీ ఓట్లు చీల్చే ప్రయత్నంగా అనిపించవచ్చు కానీ ఆ కార్యకర్తల స్థానంలో నిలబడి ఆలోచిస్తే వారి ఆవేదనలోని అసలు కారణం అర్థమవుతుంది తమకు పదవి రాకపోయినా పర్వాలేదని తమతో పాటు కష్టపడి కేసులు మోపి పార్టీ కోసం ఆస్తులు కోల్పోయిన మరో నిజాయితీపరుడికి అవకాశం ఇచ్చినా తాము పనిచేసి గెలిపించేవారమని వారు భావిస్తున్నారు కానీ డబ్బు సంచులతో వచ్చిన వ్యక్తికి ప్రాధాన్యత ఇచ్చి అతని వెనుక పనిచేయాలని చెప్పడం తమ ఆత్మగౌరవానికి విరుద్ధమని కొందరు కార్యకర్తలు భావిస్తున్నారు ఇలాంటి సందర్భాల్లో తిరుగుబాటు అనేది కేవలం టికెట్ కోసం చేసే పోరాటమా? లేక తమ శ్రమకు త్యాగాలకు గుర్తింపు కావాలనే ఆత్మగౌరవ పోరాటమా? అన్నది ఆలోచించాల్సిన విషయం పదవి దక్కలేదని బాధపడటం వేరు దశాబ్దాలుగా నమ్ముకున్న పార్టీ తన త్యాగాలను గుర్తించలేదని బాధపడటం వేరు మొదటిది ఆశకు సంబంధించినది.. రెండోది ఆత్మగౌరవానికి సంబంధించినది!

అసలైన జనబలం ఎవరివైపు?

డబ్బుతో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవచ్చు కార్ల ర్యాలీలు నిర్వహించవచ్చు ప్రచారానికి పెద్దఎత్తున ఖర్చు చేయవచ్చు కానీ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడం అంత సులభం కాదు ప్రజలకు కష్టమొచ్చినప్పుడు అండగా నిలిచింది ఎవరు? అర్ధరాత్రి ఆసుపత్రికి తీసుకెళ్లింది ఎవరు? గ్రామంలో సమస్యలు వచ్చినప్పుడు అధికారుల చుట్టూ తిరిగింది ఎవరు? ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములైంది ఎవరు? అనే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేది ఆ కార్యకర్త చేసిన సేవ మాత్రమే ప్రజలతో సంవత్సరాల అనుబంధం కలిగిన వ్యక్తిని పక్కనపెట్టి కేవలం ఆర్థిక బలం ఆధారంగా కొత్త వ్యక్తికి ప్రాధాన్యత ఇస్తే కార్యకర్తలతో పాటు ఓటర్లలోనూ అసంతృప్తి ఏర్పడే అవకాశం ఉంటుంది. డబ్బుతో ఓట్లను ప్రభావితం చేయవచ్చేమో కానీ.. ప్రజల మనసుల్లో సంపాదించుకున్న అభిమానాన్ని కొనలేరు ఫ్లెక్సీలపై ఫొటోలు పెట్టించుకోవచ్చు.. కానీ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవాలంటే సేవ చేయాల్సిందే!

ధనస్వామ్య రాజకీయాలు.. కొత్త తరానికి ఎలాంటి సందేశం?

అధిష్టానాలు ఒక విషయాన్ని గమనించాలి రాజకీయాల్లో నిజాయితీ ప్రజాసేవ పోరాటం కంటే డబ్బు పలుకుబడి మధ్యవర్తుల సిఫార్సులకే ప్రాధాన్యత పెరుగుతోందనే భావన బలపడితే భవిష్యత్తులో పార్టీలకు తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉంది



యువతలో నిరాశ

ప్రజాసేవ చేయాలనే ఆశయంతో రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉంది కష్టపడినా గుర్తింపు రాదనే భావన వారిని రాజకీయాలకు దూరం చేయవచ్చు

కార్యకర్తల నిర్వీర్యం

కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసినా గుర్తింపు లేదనే భావన పెరిగితే భవిష్యత్తులో జెండా మోసే కార్యకర్తలు తగ్గిపోయే ప్రమాదం ఉంది

సేవాభావానికి దెబ్బ

భారీగా ఖర్చు చేసి పదవులు పొందిన వ్యక్తులు ప్రజాసేవ కంటే పెట్టిన పెట్టుబడిని తిరిగి సంపాదించుకోవడానికే ప్రాధాన్యత ఇస్తారనే అనుమానాలు ప్రజల్లో పెరిగే అవకాశం ఉంది

పార్టీ అంతర్గత విభేదాలు

నిజాయితీపరులైన కార్యకర్తలకు అన్యాయం జరిగిందనే భావన బలపడితే అసంతృప్తి వర్గ విభేదాలు రెబల్ అభ్యర్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది

ఎన్నికల్లో ప్రతికూల ప్రభావం

కార్యకర్తల మద్దతు ప్రజల విశ్వాసం బలహీనపడితే ఎంతటి ధనబలం ఉన్నా ఎన్నికల ఫలితాలను అనుకూలంగా మార్చుకోవడం కష్టమవుతుంది

త్యాగానికి పట్టం కట్టాలి లేదంటే చరిత్ర ప్రశ్నిస్తుంది

రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావు అధికారం శాశ్వతం కాదు నాయకత్వాలు మారుతుంటాయి కానీ ఒక కార్యకర్త పార్టీ కోసం చేసిన త్యాగాలు ఎదుర్కొన్న కష్టాలు కోల్పోయిన ఆస్తులు కుటుంబం పడిన ఇబ్బందులు చరిత్రలో చెరిగిపోవు అధిష్టానాలు ఇప్పటికైనా తమ చుట్టూ ఉన్న స్వార్థపూరిత వలయాలను దాటి క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకోవాలి మధ్యవర్తుల నివేదికలకే పరిమితం కాకుండా కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలి నకిలీ సర్వేల ఆరోపణలను పరిశీలించాలి డబ్బు పలుకుబడికి కాకుండా ప్రజాదరణ పార్టీ పట్ల నిబద్ధత సేవాభావం కష్టకాలంలో చేసిన పోరాటాలకు ప్రాధాన్యత ఇవ్వాలి ఎందుకంటే ఒక పార్టీకి అసలైన ఆస్తి భవనాలు కాదు వాహనాలు కాదు నోట్ల కట్టలు అంతకన్నా కాదు పార్టీని నమ్ముకుని చివరి వరకు జెండా పట్టుకుని నిలబడే కార్యకర్తలే అసలైన ఆస్తి నాయకులారా

ఒక్కసారి వెనక్కి తిరిగి చూడండి!

మీరు ఈరోజు కూర్చున్న పదవుల వెనుక ఎవరి చెమట ఉంది మీరు ధరించిన పూలదండల వెనుక ఎవరి కష్టం ఉంది? మీరు ఎగురవేస్తున్న జెండా వెనుక ఎవరి జీవితాలు ఉన్నాయి? ఆ త్యాగాలను మరిచిపోయి నోట్ల కట్టలకు విలువ ఇస్తే రేపు అధికారం కోల్పోయినప్పుడు మీ పక్కన నిలబడే కార్యకర్త కోసం వెతుక్కోవాల్సి వస్తుంది త్యాగం చేసిన కార్యకర్తకు గుర్తింపు ఇవ్వడం నాయకత్వం చేసే ఉపకారం కాదు అది వారి కనీస బాధ్యత ఆ బాధ్యతను విస్మరించిన రాజకీయ వ్యవస్థలో ధనబలం తాత్కాలికంగా పైచేయి సాధించవచ్చేమో కానీ ప్రజాబలం కార్యకర్తల ఆత్మగౌరవాన్ని ఎప్పటికీ తక్కువ అంచనా వేయలేరు అని జిల్లెడుగుంట అంజి తన విశ్లేషణలు తెలియజేశారు

ఆలూరు ఇన్‌చార్జ్ తనయుడిని ఘనంగా సన్మానించిన సొసైటీ చైర్మన్ కొండా రామాంజనేయులు



చిప్పగిరి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి): ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి తనయుడు, నూతన ఎంపీపీని చిప్పగిరి సొసైటీ చైర్మన్ కొండ రామాంజిని, తలారి లక్ష్మన్న, కొత్తకోట అశోక్ కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీకి శుభాకాంక్షలు తెలియజేసి, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని నాయకులు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఎంపీపీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల ప్రగతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి సొసైటీ చైర్మన్ కొండ రామాంజిని, తలారి లక్ష్మన్న, కొత్తకోట అశోక్ కుమార్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా మద్దతు తో బూర్జబారి కి శశి ప్రియ ఎగువ శోభ పంచాయతి సర్పంచ్ పోటీ కి నామినేషన్ దాఖలు.



అనంతగిరి మండలం. నవంబర్ 19. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. తెలుగు సూపర్ పంచాయతీ సర్పంచ్ పోటీ కి ప్రజా మద్దతు ర్యాలీగా తరలివచ్చి గురువారం నాడు బూర్జ బారికి శశి ప్రియ నామినేషన్ దాఖలు చేశారు. శశిప్రియకు పంచాయతీ ప్రజలు పూర్తి మద్దతు అందిస్తున్నట్లు తేట తెలమైనట్లు కనిపిస్తుంది. కొత్తవలస గ్రామ యువతి. యువకులు స్థానిక పెద్దలుగమ్మెల రమేష్. తదితరులు మద్దతు అందిస్తున్నారు.

గురువారంనేడే దశమి సందర్భంగా !..12వార్డు నెంబర్ గా మోడెం నరేష్ నామినేషన్ దాఖలు!..



వరరామచంద్రాపురం,నవంబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి)వి.ఆర్.పురం మండలం రేఖపల్లి పంచాయతీ లో 12 వార్డ్ నెంబర్ గా, నామినేషన్ దాఖలు వేసిన, మోడెం నరేష్, గెలుపే లక్ష్యంగా పనిచేసి విజయం సాధించి, వార్డు సబ్యులకు ఐదేళ్లు సేవచేస్తానని, మోడెం నరేశ్, వివరించారు. ప్రతీ గడపకు వెళ్తానని, అందరి సహాకారం కోరుతానని, వార్డులో ఉన్న ప్రతీ సమస్య పరిష్కారంకోసం శ్రామిస్తానని సూచించారు.

కోవెలకుంట్ల మండలం కంపమల్ల ఎంపీటీ సి గా గోపిరెడ్డి జయమ్మ ప్రమాణ స్వీకారం...



కోవెలకుంట్ల:నవంబర్=19 ప్రజాజ్యోతి కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామం ఎంపీటీసి గా గోపిరెడ్డి జయమ్మ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ సోముల లోకేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీటీసీ లకు శుభాకాంక్షలు తెలిపారు. కంపమల్ల గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీటీసీలకు తెలియజేశారు ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీ సుదాకర్ రెడ్డి వైసిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత

- రాప్తాడు జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులపై దాడి నా మనసును కలచివేసింది
- పూర్వ విద్యార్థిగా ఈ కార్యక్రమానికి రావడం
ఆనందంగా గర్వంగా ఉంది బీసీవీ శివరామకృష్ణ, హైకోర్టు న్యాయవాది

పెనుకొండ: ప్రజా జ్యోతి న్యూస్ : నవంబర్ 19:శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:బాలికలకు సురక్షితమైన వాతావరణం కల్పించి, విద్యావకాశాలు అందించి, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని హైకోర్టు న్యాయవాది, బహుజన చైతన్య వేదిక ప్రతినిధి బీసీవీ శివరామకృష్ణ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం గుట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో మై డే మై రైట్స్ మై ఫ్యూచర్ నా రోజు నా హక్కులు నా భవిష్యత్తు అనే కార్యక్రమం ద్వారా బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివరామకృష్ణ మాట్లాడుతూ బాలికలపై లైంగిక నేరాల నిరోధక చట్టం పోక్సో చట్టం-2012 బాల్య వివాహాల నిరోధక చట్టం2006 తదితర చట్టాల గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించారు మహిళలు బాలికల రక్షణ సంక్షేమం కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ చట్టాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించారు పురాణాల కాలం నుంచి ఆధునిక సమాజం వరకు భారతీయ సంస్కృతిలో మహిళలకు ఉన్న విశిష్ట స్థానం వారి గౌరవం గురించి



వివరించారు బాలికల విద్య, భద్రత హక్కులు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు బాలికలు తమ హక్కులపై అవగాహన పెంచుకుని విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగార్జున అధ్యక్షత వహించారు బహుజన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్ ఆర్డీటీ మడకశిర ప్రాంతీయ డైరెక్టర్ మల్లికార్జున హైకోర్టు ఎడ్యుకేటర్ రమా పవన్ రాయల్ పెనుకొండ ఏరియా ఇన్‌చార్జి రాజారత్నం పోలీస్ శాఖ చైల్డ్ వెల్ఫేర్ శాఖ ప్రతినిధులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల సృజనాత్మకతకు పోటీలు దోహదం: గ్రంథాలయ అధికారి సుజాత



గుంతకల్లు నవంబర్ 19 (ప్రజా జ్యోతి): విద్యార్థుల సృజనాత్మకతకు వ్యాసరచన పోటీలు ఎంతో దోహదపడతాయని స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయ అధికారి సుజాత పేర్కొన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం గుంతకల్లు పట్టణంలోని ఉరవకొండ రోడ్డులో గల శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరైన గ్రంథాలయ అధికారి సుజాత మాట్లాడుతూ విద్యార్థులు తరచూ గ్రంథాలయాలకు వస్తే కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఓంకారప్ప, ప్రధానోపాధ్యా యులు నాగమణి, సీఈవో శ్రీనివాసులు, ప్రైమరీ ఇంచార్జ్ సరోజమ్మ, లతా, తెలుగుభాష ఉపాధ్యాయు లు కళ్యాణ్, ప్రశాంత్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

చిప్పగిరి ఎంపీపీ ఏరూరు మీనాక్షి నాయుడుకు పంచాయతీ కార్యదర్శుల ఘన సన్మానం



చిప్పగిరి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్): చిప్పగిరి మండల పరిషత్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఏరూరు మీనాక్షి నాయుడును చిప్పగిరి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.మండల పరిషత్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు కలిసి పనిచేస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఏరూరు మీనాక్షి నాయుడు మండల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బాలన్న, నంచర్లపంచాయతీ కార్యదర్శి సురేంద్ర బంటనహోల్ పంచాయతీ కార్యదర్శి ప్రమీల చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ నాయక్, సిసింద్రీ, నంచర్ల తదితరులు పాల్గొన్నారు.

కోటిపల్లి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా

– కూటమి సర్పంచ్ అభ్యర్థిగా గురుగుపల్లి భవాని నామినేషన్ దాఖలు

– ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి







పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్: పొందూరు మండలం కోటిపల్లి గ్రామ పంచాయతీ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా గురుగుపల్లి భవాని గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కోటిపల్లి, మజ్జిలిపేట గ్రామాలకు చెందిన వార్డు సభ్యుల అభ్యర్థులతో కలిసి పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి చేరుకుని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆమెతో పాటు వార్డు సభ్యుల అభ్యర్థులు కూడా తమ నామినేషన్లను దాఖలు చేశారు.

ఒక్క అవకాశం కల్పించి ఆదరించండి

ఈ సందర్భంగా గురుగుపల్లి భవాని మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తనకు ప్రజలు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. కోటిపల్లి పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తనతో పాటు పోటీ చేస్తున్న వార్డు సభ్యుల అభ్యర్థులకు కూడా మద్దతు తెలిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆదరణతో విజయం సాధిస్తే గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులు

గతంలో స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ సహకారంతో పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు భవాని తెలిపారు. అయినప్పటికీ గ్రామాల్లో ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. రాజకీయ నేపధ్యం కలిగిన కుటుంబంగా గతంలో సర్పంచ్‌గా చేసిన అనుభవంతో గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. ప్రజలు తమకు అవకాశం కల్పిస్తే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ కోటిపల్లి పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

మండల పరిషత్ ఎంపీపీ , వైస్ ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవం

– అధికారికంగా ప్రకటించిన ఆర్వో సూర్యప్రకాశరావు పొందూరు ఎంపీపీగా కూన సుధ

– ఉప ఎంపీపీగా పూండ్రు రామకృష్ణ ప్రమాణ స్వీకారానికి ఎంపీటీసీలు అన్నేపు రాము దంపతులు గై హాజరు

– 21 మందిలో 19 మంది ఎంపీటీసీలు ప్రమాణస్వీకారం





పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:పొందూరు మండల పరిషత్ నూతన పాలకవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.మండల పరిషత్ అధ్యక్షురాలిగా స్థానిక ఎమ్మెల్యే సోదరుడు , పి. ఏ .సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ సతీమణి పెనుబర్తి ఎంపీటీసీ కూన సుధ, ఉపాధ్యక్షుడిగా పొందూరు -1 ఎంపీటీసీ పూండ్రు రామకృష్ణ ఎన్నికయ్యారు. గురువారం పొందూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆర్వో సూర్యప్రకాష్ , అసిస్టెంట్ ఇటీవల ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యుల సమక్షంలో అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. అనంతరం టీడీపీ అధిష్టానం ఎంపీపీ ,వైస్ ఎంపీపీ పేర్లను సీల్ కవర్ లో పంపించగా ఎన్నికైన వారి పేర్లను రిటర్నింగ్ అధికారి జి. సూర్యప్రకాశరావు అధికారికంగా ప్రకటించారు.

19 మంది ఎంపీటీసీల హాజరు

ఎన్నికల ప్రక్రియకు తెలుగుదేశం పార్టీ కూటమికి చెందిన 15 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరుకాగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీటీసీ సభ్యులు సైతం పాల్గొన్నారు.వైసీపీ పార్టీకి చెందిన తొలాపి, తనిమెట్ట, కొంతాడ, లోలుగు ఎంపీటీసీ సభ్యులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించిన ప్రక్రియ అనంతరం కూన సుధను ఎంపీపీగా, పూండ్రు రామకృష్ణను ఉప ఎంపీపీగా ఆర్వో ప్రకటించారు. ఎన్నికైన వారితో ఆర్వో ప్రమాణ స్వీకారం చేయించారు

నూతన పాలకవర్గానికి అభినందనలు

ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, ఉప ఎంపీపీలకు జెడ్పీటీసీ బలగ రాధాకుమారి , ఎంపీటీసీ -4, మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,టి. ఎన్.టి.యూ.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు ,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. అలాగే ఇటీవల ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

మండల అభివృద్ధిపై ఆశలు

నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఎంపీపీ, ఉప ఎంపీపీతో పాటు ఎంపీటీసీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం ప్రాధాన్యత ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

మండల వైస్ ఎంపీపీ గా తాళ్లూరి



కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 19 : ఇటీవల జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో కుక్కునూరు మండలంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది.మండలంలోని మొత్తం పది ఎంపిటిసి స్థానాలకు గాను ఏడు స్థానాలను టీడీపీ కైవసం చేసుకోగా,మూడు స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది.ఈ ఎన్నికల్లో మండలంలోనే అత్యధిక మెజారిటీతో వెలేరు ఎంపిటిసిగా తాళ్లూరి సురేష్ విజయం సాధించారు.ప్రజల నుంచి లభించిన భారీ మద్దతు ఆయనపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలిచింది.గురువారం జరిగిన ఎంపిటిసిల ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మండల ఎంపిపిగా ఆశి శ్రీలత ఎన్నికయ్యారు.వైస్ ఎంపిపిగా వెలేరు ఎంపిటిసి తాళ్లూరి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తాళ్లూరి సురేష్ వైస్ ఎంపిపిగా ఎన్నిక కావడం పట్ల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,వెలేరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కష్టపడే నాయకుడిగా,అందరినీ కలుపుకుపోయే వ్యక్తిగా పేరు తెచ్చుకున్న సురేష్ కు పదవి దక్కడం సుముచితమని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.వెలేరు గ్రామం నుంచి మండల స్థాయి నాయకుడిగా ఎదిగిన తాళ్లూరి సురేష్,కుక్కునూరు మండల అభివృద్ధికి కృషి చేస్తారని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బుట్టాయగూడెం ఎంపిపి గా కొమరం మల్లేశ్వరరావు



నవంబర్ 19(ప్రజా జ్యోతి):-ఇటీవల జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో గెలుపొందిన ఎంపిటిసి సభ్యుల ప్రమాణస్వీకారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఎంపిటిసిల ప్రమాణస్వీకారంతో పాటు,మండల పరిషత్ అధ్యక్షుడుగా కొమరం మల్లేశ్వరావు, మండల పరిషత్ ఉపధ్యక్షురాలుగా మిడియం సునీత లతో ఎన్నికల అధికారి ఎ వి సుబ్బరాయన్, ఎంపిడిఓ కె జ్యోతి ప్రమాణస్వీకారం చేయించారు.నూతనంగా ఎంపిటిసిలు గా ప్రమాణస్వీకారం చేసిన వారిలో వి కనకదుర్గ,ఎం నాగదుర్గారావు,ఎం సునీత,కె రజని,కె వెంకటేష్,టి గంగాధరరావు,వి బొజ్జి,కె మల్లేశ్వరరావు,వై కృష్ణవేణి,కె సరోజ,ఎం పాపాయమ్మ ఐ గంగా రత్నం,వి బేబి సుప్రియ,కె కనకమ్మ,కె రాంప్రసాద్ లు ఉన్నారు. నూతనంగా ఎన్నికైన వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలమూరు మండలంలో 18 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ స్థానాలకు 55.. వార్డు సభ్యుల స్థానాలకు 261 నామినేషన్లు.



ఆలమూరు, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026 నవంబర్ 29వ తేదీన రెండో విడతలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆలమూరు మండలంలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగుతోంది. మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో నవంబర్ 18, 19 తేదీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలను ఎంపీడీవో ఏ. రాజు వెల్లడించారు.

గ్రామాల వారీగా నామినేషన్ల వివరాలు:

1. ఆలమూరు: సర్పంచ్ -- 5, వార్డు సభ్యులు -- 11.
2. బడుగువానిలంక: సర్పంచ్ -- 1, వార్డు సభ్యులు -- 7.
3. చెముడులంక: సర్పంచ్ -- 4, వార్డు సభ్యులు -- 34.
4. చింతలూరు: సర్పంచ్ -- 2, వార్డు సభ్యులు -- 12.
5. చొప్పెల్ల: సర్పంచ్ -- 3, వార్డు సభ్యులు -- 13.
6. గుమ్మిలేరు: సర్పంచ్ -- 7, వార్డు సభ్యులు -- 20.
7. జొన్నాడ: సర్పంచ్ -- 2, వార్డు సభ్యులు -- 23.
8. కలవచర్ల: సర్పంచ్ -- 3, వార్డు సభ్యులు -- 7.
9. మడికి: సర్పంచ్ -- 4, వార్డు సభ్యులు -- 15.
10. మోదుకూరు: సర్పంచ్ -- 2, వార్డు సభ్యులు -- 10.
11. మూలస్థాన అగ్రహారం: సర్పంచ్ -- 7, వార్డు సభ్యులు -- 14.
12. నర్సిపూడి: సర్పంచ్ -- 2, వార్డు సభ్యులు -- 8.
13. నవాబుపేట: సర్పంచ్ -- 1, వార్డు సభ్యులు -- 10.
14. పెదపల్ల: సర్పంచ్ -- 2, వార్డు సభ్యులు -- 23.
15. పెనికేరు:వార్డు సభ్యులు -- 6.
16. పినపల్ల: సర్పంచ్ -- 2, వార్డు సభ్యులు -- 2.
17. సంధిపూడి: సర్పంచ్ -- 5, వార్డు సభ్యులు -- 24.
18. సూర్యారావుపేట: సర్పంచ్ -- 3, వార్డు సభ్యులు -- 22.

రెండు రోజుల నామినేషన్ల సమగ్ర వివరాలు:

సర్పంచ్ స్థానాలకు నవంబర్ 18వ తేదీన 14 నామినేషన్లు, నవంబర్ 19వ తేదీన 41 నామినేషన్లు కలిపి మొత్తం 55 నామినేషన్లు దాఖలయ్యాయి.అదేవిధంగా వార్డు సభ్యుల స్థానాలకు నవంబర్ 18వ తేదీన 32 నామినేషన్లు, నవంబర్ 19వ తేదీన 229 నామినేషన్లు కలిపి మొత్తం 261 నామినేషన్లు నమోదయ్యాయి.మొత్తంగా ఆలమూరు మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు కలిపి రెండు రోజులలో 316 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో ఏ. రాజు తెలిపారు. ఎన్నికల నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ, తదుపరి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు.

కొతాళంలో జనసునామీ - గాండ్ల శ్రీయ నామినేషన్‌కు భారీ జన సంద్రోహం









కొతాళం,నవంబర్ 19 ప్రజా జ్యోతి కొతాళం మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అధికార కూటమి బలపరిచిన అభ్యర్థి,మన ఊరి బిడ్డ శ్రీమతి గాండ్ల శ్రీయ నామినేషన్ కార్యక్రమం జనసునామీగా మారింది. ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ చెన్న బసప్ప సతీమణి అయిన శ్రీయ నామినేషన్ వేసేందుకు కొతాళం పురవీధుల గుండా భారీ ర్యాలీగా తరలిరాగా,దారి పొడవునా వేలాది మంది ప్రజలు బ్రహ్మరథం పట్టారు.మహిళలు మంగళహారతులతో, యువకులు జైజై నినాదాలతో,పెద్దలు ఆశీర్వాదాలతో స్వాగతం పలికారు. కొతాళం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా జనం పోటెత్తడంతో కొతాళం పట్టణం మొత్తం జనసముద్రంగా మారిపోయింది. ఈ సందర్భంగా శ్రీయ మాట్లాడుతూ "నేను మీ ఊరి బిడ్డను.మీ ఆశీర్వాదంతో కొతాళం అభివృద్ధి కోసం, ప్రతి వీధి, ప్రతి ఇంటి సమస్య తీర్చడం కోసం ముందుంటాను" అని అన్నారు.కొతాళం అభివృద్ధికి, మన ఊరి బిడ్డకే మన ఓటు అంటూ ప్రజలు నినదించారు.

పుస్తకాల వెలుగులతో కలెక్టరేట్‌లో విజ్ఞాన విప్లవం

కలెక్టర్ చొరవకు విశేష స్పందన. ఒకే రోజు 454 పుస్తకాల విరాళం. ఇప్పటివరకు 854 పుస్తకాల సమీకరణ

బాపట్ల నవంబర్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) అధికారుల చేతుల్లో ఫైళ్లతో పాటు పుస్తకాలు కూడా ఉండాలి.విధి నిర్వహణతో పాటు విజ్ఞాన సముపార్జనకు సమయం కేటాయించాలనే సరికొత్త ఆలోచనకు బాపట్ల కలెక్టరేట్ వేదికైంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి., ఐఏఎస్ చొరవతో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన గ్రంథాలయం దాతల సహకారంతో విజ్ఞాన భాండాగారంగా రూపుదిద్దుకుంటోంది. పఠన సంస్కృతిని పెంపొందించాలన్న కలెక్టర్ సంకల్పానికి ఉద్యోగులు, విద్యావేత్తలు, అధికారులు స్వచ్ఛందంగా పుస్తకాలు అందిస్తూ తమ వంతు చేయూతనిస్తున్నారు.నూతన వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి కలెక్టర్ తొలుత ఐదు పుస్తకాలను అందించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఉద్యోగి కనీసం ఒక పుస్తకమైనా విరాళంగా అందించాలని ఇచ్చిన పిలుపునకు విశేష స్పందన లభించింది. జిల్లాలోని విద్యాశాఖ మండల స్థాయి అధికారులు 22 మంది పుస్తకాలు అందించగా, యద్దనపూడి ఎంఈఓ గోపి ఏకంగా 125 పుస్తకాలను బహూకరించడం విశేషం.బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎ. సౌజన్య, డిప్యూటీ తహసీల్దార్ మేరీ సుధారాణి, కలెక్టరేట్ ఏ-సెక్షన్ సిబ్బంది, చీరాల డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న తదితరులు కూడా పుస్తకాలు అందించి గ్రంథాలయ అభివృద్ధిలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత రీడర్ డాక్టర్ వి.వి. రాఘవమ్మ తన వద్దనున్న విలువైన పుస్తకాలను గ్రంథాలయానికి విరాళంగా అందించారు. 82 ఏళ్ల వయసులోనూ విజ్ఞానాన్ని నలుగురితో పంచుకోవాలన్న ఆమె తపనను కలెక్టర్ అభినందించారు. పుస్తకాలను స్వీకరించి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు.కలెక్టర్ ఆలోచనకు ఉద్యోగులే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు కూడా స్పందిస్తున్నాయి. గ్రంథాలయానికి పుస్తకాలు అందించడంతో పాటు వాటి కొనుగోలుకు ఆర్థిక సహాయం చేసేందుకు పలువురు ముందుకొస్తున్నారు. గురువారం ఒక్కరోజే 454 పుస్తకాలు అందగా, ఇప్పటివరకు మొత్తం 854 పుస్తకాలు సమకూరడం ఈ కార్యక్రమానికి లభిస్తున్న ఆదరణకు నిదర్శనం.కలెక్టరేట్‌ను కేవలం పరిపాలనా కేంద్రంగానే కాకుండా విజ్ఞాన వికాస కేంద్రంగా తీర్చిదిద్దాలన్న కలెక్టర్ ఆలోచనకు ఈ గ్రంథాలయం ప్రతిరూపంగా నిలుస్తోంది.



వల్లూరి సురేఖ అను నేను

:-కొతాళం ఎంపీపీగా వల్లూరి సురేఖ ప్రమాణ స్వీకారం!

:-వైస్ ఎంపీపీగా సులేకేరి లక్ష్మి బాధ్యతల స్వీకరణ.. గెలుపొందిన ఎంపీటీసీలతో కలిసి ప్రమాణం









కొతాళం నవంబర్ 19 ప్రజా జ్యోతి కొతాళం మండల పరిషత్ నూతన అధ్యక్షురాలిగా వల్లూరి సురేఖ, ఉపాధ్యక్షురాలిగా సులేకేరి లక్ష్మి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు మండలంలో గెలుపొందిన ఎంపీటీసీ సభ్యులు సైతం ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీ వల్లూరి సురేఖ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంపీపీ బాధ్యతలు అప్పగించిన నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ చుడి ఉలిగయ్య, బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ హాజరయ్యారు. అలాగే టీడీపీ కొతాళం మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, టీబీపీ చైర్మన్ టిప్పి సుల్తాన్, కొతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు, బదినేహాల్ సొసైటీ చైర్మన్ మారెప్ప, టీడీపీ యువ నాయకులు సతీష్ నాయుడు, కురువ వీరేష్,డాక్టర్ రాజనంద,పెద్దోడు, చిన్నోడు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.మండల అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

హిందూపురం రూరల్‌లో టీడీపీ సర్పంచ్ అభ్యర్థుల ఖరారు

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో జాబితా విడుదల

7 పంచాయతీలకు అభ్యర్థులను ప్రకటించిన పార్టీ అధిష్ఠానం



హిందూపురం రూరల్: ప్రజా జ్యోతి న్యూస్: నవంబర్ 19: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి తెలుగుదేశం పార్టీ సన్నద్ధమైంది హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ మండల పరిధిలోని ఏడు గ్రామ పంచాయతీలకు పార్టీ బలపరిచే సర్పంచ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ అభ్యర్థులను ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి టికెట్లు దక్కించుకున్న అభ్యర్థుల వివరాలు పూలకుంట పంచాయతీ డి. ప్రమీలమ్మ భర్త ఆదిరెడ్డి లేట్ (రెడ్డి). బేవినాహళ్లి పంచాయతీ ఎమ్ జ్యోతి భర్త ఎమ్ చంద్రశేఖర్ (వాల్మీకి). మణెసముద్రం పంచాయతీ అంజినమ్మ భర్త గంగప్ప లేట్ (మాదిగ). కోటిపి పంచాయతీ కే ఎన్ ఉమశంకర్ రెడ్డి తండ్రి కే ఆర్ నల్లారెడ్డి (రెడ్డి). చౌళూరు పంచాయతీ కే పీ ఉషారాణి భర్త రామాంజినేయులు లేట్ (వాల్మీకి) మలుగురు పంచాయతీ ఆర్ శుభాషిణి భర్త ఆర్ గోవింద్ రెడ్డి (రెడ్డి). చలివెందుల పంచాయతీ జి వెంకట రెడ్డి (చిన్న) తండ్రి జీ సుబ్బా రెడ్డి. అభ్యర్థుల ప్రకటనలు మండలంలోని టిడిపి సోనల్లో నూతన ఉత్సాహం నెలకొంది గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు

పట్టణ ప్రజలకు గమనికఆస్తి పన్నులు ఇకపై ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి

కమిషనర్ దివిజ సంపతి వెల్లడి



గొల్లప్రోలు ప్రజా జ్యోతి గొల్లప్రోలు పురపాలక సంఘం పరిధిలోని ఆస్తి యజమానులు తమ పన్ను బకాయిలను ఇకనుండి కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి తెలిపారు. గురువారం పట్టణంలో ఆన్‌లైన్ పన్ను చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మైకులు మరియు ఫ్లెక్సీల ద్వారా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు తమ ఇంటి పన్ను, కుళాయి పన్ను మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలను ఎక్కడికీ వెళ్లకుండా తమ ఇళ్ల వద్ద నుండే మొబైల్ ఫోన్ల ద్వారా చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వ అధికారిక యాప్‌లైన 'పురమిత్ర' మరియు 'పురసేవ' లను వినియోగించుకుని డిజిటల్ చెల్లింపులు పూర్తి చేయాలని సూచిం చారు.ఒకవేళ ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ పేమెంట్లు చేయడం తెలియని వారు ఉంటే, తమ సమీపంలోని వార్డు సచివాలయానికి వెళ్లి అక్కడి సిబ్బంది సహాయంతో తమ ఫోన్ల ద్వారా చెల్లింపులు చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు. ప్రజలందరూ ఈ మార్పును గమనించి సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎస్. సర్వేశ్వరరావు, ఇన్‌ఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె. రఘు ప్రసాద్, శానిటరీ సెక్రటరీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డబ్బు రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెప్పాలి



నీతివంతమైన పాలన అందిస్తాం. ప్రతి వార్డులో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేస్తాం

బాపట్ల నవంబర్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల్లో డబ్బు రాజకీయాలకు, ప్రజాసేవకు మధ్య పోటీ జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నీతివంతమైన, సమర్థవంతమైన పాలన అందిస్తామని, పట్టణంలోని ప్రతి పేటలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బాపట్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ప్రేమ్ కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి గంటా అంజిబాబు మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ దుర్మార్గపు విధానాలపై రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని అన్నారు. డబ్బుతో రాజకీయాలు చేస్తున్న కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోందని, బాపట్లలో మూడు రంగుల జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర పరిశీలకులు మస్తాన్ వలి, జిల్లా పరిశీలకులు మోహన్ రావు మాట్లాడుతూ.. బాపట్ల జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో నిలిచిందన్నారు. చీరాలలో ఆమంచి కృషితో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాన్ని బాపట్లలోనూ పునరావృతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని విమర్శించారు. మతతత్వ పార్టీతో కలిసి పనిచేస్తున్న మూడు పార్టీల కూటమి రాజకీయాల వెనుక ఉన్న ఉద్దేశాలను ప్రజలు ఆలోచించాలని సూచించారు.విజ్ఞానవంతులకు పుట్టినిల్లైన బాపట్లకు అవినీతి రాజకీయాలతో మచ్చ తెస్తున్నారని విమర్శించారు. సుమారు పది మంది అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డంకులు సృష్టించినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయకుండా పదిహేడు కౌన్సిలర్ స్థానాలతో పాటు చైర్మన్ పదవికి పోటీ చేస్తోందన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం రోడ్ షో నిర్వహించి18 వార్డులో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు


శంఖవరం అభివృద్ధే లక్ష్యం.. సత్యవేణి విజయమే ధ్యేయం!

రెండో రోజు వైష్ణవమాన్యం కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్



శంఖవరం: నవంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్) శంఖవరం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రెండో రోజు వైష్ణవమాన్యం కాలనీలో సర్పంచ్ అభ్యర్థి పర్వత సత్యవేణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ పాల్గొని సత్యవేణికి మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు.ఈ సందర్భంగా శంఖవరం గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ అభ్యర్థి పర్వత సత్యవేణిని ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా కాలనీవాసులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

చింతూరులో ఘనంగా ఎం.పీ.టీ. సీలు ఎం.పీ.పీ ప్రమాణ స్వీకారం





ఎంపీపీగా చిచ్చడి మురళి

చింతూరు,నవంబర్ 19 ప్రజాజ్యోతి చింతూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీలు ఎంపీపీ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. నూతన ఎం.పీ.పీగా ఎన్నికైన చిచ్చడి మురళితోపాటు మండలంలోని ఎంపీటీసీ లందరూ ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ఎం.పీ.డీ.వో. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు ఈ సందర్భంగా ఏ.పీ.వో రామ తులసి నూతన ఎంపీపీ చిచ్చడి మురళిని. ఎంపీటీసీ సభ్యుల ను పూలమాలలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు ప్రమాణస్వీకారం అనంతరం నూతన ఎం.పీ.పీ. చిచ్చడి.మురళి మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన ప్రజలకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు చింతూరుమండలంలోని ప్రతి గ్రామానికితాగునీరు, మెరుగైన రోడ్లు,విద్య,వైద్యం సౌకర్యాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు మారుమూల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే నూతనంగా ఎంపికైన ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ తమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రజల కు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మండల అధికారులు కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీపీ ఎంపీటీసీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు

గొల్లప్రోలు మండల పరిషత్ పీఠంపై 'ఓదూరి' జయకేతనం.. ఎంపీపీగా సుబ్బారావు ఏకగ్రీవం!





మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని నూతన సారథుల హామీ

గొల్లప్రోలు ప్రజా జ్యోతి గొల్లప్రోలు రాజకీయాల్లో నూతన అధ్యాయం మొదలైంది. మండల ప్రజా పరిషత్ నూతన పాలకవర్గం గురువారం అట్టహాసంగా కొలువుదీరింది. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో పండుగ వాతావరణం మధ్య జరిగిన ప్రత్యేక సమావేశంలో నూతన పాలకవర్గ ఎన్నిక మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. తొలుత మండలంలోని వివిధ స్థానాల నుండి నూతనంగా ఎన్నికైన 16 మంది ఎంపీటీసీ సభ్యులతో ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అత్యంత కీలకమైన మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా ఓదూరి సుబ్బారావు , ఉపాధ్యక్షులుగా అరటకట్ల మంగ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి అధికారికంగా ప్రకటించారు. ఎన్నికైన వెంటనే వీరిద్దరితో ప్రిసైడింగ్ అధికారి పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీలుగా బాధ్యతలు స్వీకరించిన ఓదూరి సుబ్బారావు, అరటకట్ల మంగలకు అభినందనలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు వీరిద్దరినీ పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణ హర్షధ్వానాలు, నినాదాలతో మారుమోగింది.

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: నూతన పాలకవర్గం

బాధ్యతల స్వీకరణ అనంతరం నూతన ఎంపీపీ ఓదూరి సుబ్బారావు, వైస్ ఎంపీపీ అరటకట్ల మంగ మాట్లాడుతూ.. తమపై ఎంతో నమ్మకంతో ఈ కీలక బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "పార్టీలకు అతీతంగా, 16 మంది ఎంపీటీసీ సభ్యులు మరియు అధికారులందరి సహకారంతో గొల్లప్రోలు మండలాన్ని అన్ని రంగాల్లో జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం" అని వారు ప్రజలకు హామీ ఇచ్చారు.

విద్యార్థి ఉద్యమాల నుంచి గ్రామ నాయకత్వం వరకు.. సర్పంచ్ బరిలో పాండ్రు విజయలక్ష్మి

గౌరీదేవిపేట సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నామినేషన్ దాఖలు

సీపీఎం, సీపీఐ, వైఎస్సార్‌సీపీ మద్దతుతో కదం తొక్కిన కార్యకర్తలు.. భారీ ర్యాలీ

ఎటపాక, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి రాజుకుంది. సీపీఎం, సీపీఐ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల ఉమ్మడి మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పాండ్రు విజయలక్ష్మి గురువారం గౌరీదేవిపేట గ్రామ సచివాలయంలో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామస్తులు భారీ ఎత్తున తరలిరాగా, స్థానిక రిటర్నింగ్ అధికారికి ఆమె తన నామినేషన్ పత్రాలను అందజేశారు.



గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు: గౌరీదేవిపేట సర్పంచ్ అభ్యర్థిగాడ్గా నామినేషన్ దాఖలు చేసే ముందు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పాండ్రు విజయలక్ష్మి, చిత్రంలో నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు.

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు.. కోలాహలంగా ర్యాలీ

నామినేషన్ దాఖలు చేసే ముందు పాండ్రు విజయలక్ష్మి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వామపక్షాలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు సభ్యుల అభ్యర్థులు మరియు వందలాది మంది మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. కార్యకర్తల నినాదాలు, ఉత్సాహంతో గౌరీదేవిపేటలో పండుగ వాతావరణం నెలకొంది.

ఎస్ఎఫ్ఐ నాయకురాలిగా మొదలైన పోరాట ప్రస్థానం

పాండ్రు విజయలక్ష్మికి విద్యార్థి దశ నుంచే సామాజిక, ప్రజా సమస్యలపై అపారమైన అవగాహన ఉంది. గతంలో ఎస్ఎఫ్ఐ నాయకురాలిగా పనిచేస్తూ విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. ఉద్యమాల ద్వారా అందిపుచ్చుకున్న నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతోనే నేడు గ్రామస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టినట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం.. పంచాయతీ అభివృద్ధే ధ్యేయం: విజయలక్ష్మి

నామినేషన్ అనంతరం పాండ్రు విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ, గౌరీదేవిపేట పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికీ సురక్షిత తాగునీరు, సీసీ రహదారులు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవకురాలిగా పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు.



నామినేషన్ పత్రాల అందజేత : సీపీఎం, సీపీఐ, వైఎస్సార్‌సీపీ ఉమ్మడి బలపరిగా గౌరీదేవిపేట సర్పంచ్ అబ్యర్థి పాండ్రు విజయలక్ష్మి స్థానిక రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేస్తున్న దృశ్యం.

పోటెత్తిన అభిమానులు, గ్రామస్తులు

ఈ నామినేషన్ కార్యక్రమంలో వార్డు సభ్యుల అభ్యర్థులు, సీపీఎం, సీపీఐ, వైఎస్సార్‌సీపీ మండల, గ్రామ స్థాయి నాయకులు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయలక్ష్మికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉద్యమ నేపథ్యం ఉన్న విద్యావంతురాలు బరిలో నిలవడంతో గౌరీదేవిపేట సర్పంచ్ ఎన్నిక ఆసక్తికరంగా మారింది.

కృష్ణవరం ఎంపీటీసీగా సున్నం పున్నమ్మ ప్రమాణ స్వీకారం

ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా: సున్నం పున్నమ్మ

శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ



కృష్ణవరం ఎంపీటీసీ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సున్నం పున్నమ్మ (చిత్రంలో అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం)

ఎటపాక, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): పోలవరం జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం ఎంపీటీసీ సభ్యురాలిగా సీపీఐ అభ్యర్థి సున్నం పున్నమ్మ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎటపాక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సున్నం పున్నమ్మ మాట్లాడుతూ... కృష్ణవరం ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి మౌలిక అవసరాలకు ప్రాధాన్యతనిస్తానని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి తన వంతు బాధ్యత నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో గెలిపించిన ప్రజల ఆశయాలను నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఆమె అన్నారు.

చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్‌తో కూటమి ప్రచార జోరు

వార్డుల్లో విస్తృత పర్యటనలు.అభ్యర్థులకు అండగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల నవంబర్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కూటమి వేగం పెంచింది. గెలుపే లక్ష్యంగా వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారాన్ని ముమ్మరం చేస్తోంది. కూటమి బలపరిచిన బీజేపీ చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ వివిధ వార్డుల్లో పర్యటిస్తూ అభ్యర్థులతో కలిసి ఓటర్లను కలుసుకుంటున్నారు. ఈ క్రమంలో ఏడో వార్డులో జనసేన అభ్యర్థి కొక్కిలిగడ్డ నాగరాజుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై మద్దతు కోరారు.అదేవిధంగా ఇమ్మడిశెట్టివారిపాలెంలోని పదకొండో వార్డు జనసేన అభ్యర్థి ఇమ్మడిశెట్టి కోటేశ్వరరావు నివాసానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, బీజేపీ చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ తదితరులు చేరుకుని అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. వార్డుల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ప్రజల్లోకి వెళ్తూ కూటమి ప్రచారాన్ని వేగవంతం చేసింది. నాయకుల పర్యటనలు, అభ్యర్థులకు మద్దతుతో బాపట్ల మున్సిపల్ ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది.

కౌతాళం మేజర్ గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేసిన కూటమి నాయకులు



:-నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ మరియు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు కౌతాళం మండలం జడ్పిటిసి ఉలిగయ్య

కౌతాళం నవంబర్ 19 ప్రజా జ్యోతి గురువారం రోజున కౌతాళం మండల కేంద్రం సచివాలయం నందు కౌతాళం మేజర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కూటమి బలపరిచిన అభ్యర్థి అల్లూరి వెంకటపతి రాజు గారి సతీమణి అల్లూరి నాగమణి గారు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ గారు మరియు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు కౌతాళం మండలం జడ్పిటిసి ఉలిగయ్య పాల్గొన్నారు అదేవిధంగా వార్డు సభ్యులుగా కూటమి బలపరిచిన అభ్యర్థులు 4వ వార్డ్ మెంబర్ గా బోయ లింగన్న, 8వ వార్డు మెంబర్ గా తప్పిటి వీరేష్,10వ వార్డు మెంబర్ గా జుట్ల రామంజి 12వ వార్డు మెంబర్ గా జంగ్లీ కాజాబి నలుగురు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వెంకన్న మరియు బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ విజయ్,బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్ర,బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్ ,బిజెపి నాయకులు జంగ్లీ భాష,దుర్గప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

రెండు పర్యాయాలు.. ఎంపీపీ పదవి చొప్పెల్లకే.. వైస్ ఎంపీపీ పదవి ఆలమూరుకే!



ఆలమూరు, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):రెండు ప్రభుత్వాల హయాంలోనూ పునరావృతమైన పదవుల కేటాయింపు.. యాదృచ్ఛికమా? ప్రత్యేకతా? ఆలమూరు మండల పరిషత్ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలోనూ ఎంపీపీ, వైస్ ఎంపీపీ పదవులు రెండు గ్రామాలకే దక్కడం విశేషంగా నిలిచింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఆలమూరు మండల పరిషత్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సూరపురెడ్డి జయలక్ష్మి చొప్పెల్ల గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు కాగా, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఈదల రామారావు (రాంబాబు) ఆలమూరు గ్రామ ఎంపీటీసీ సభ్యుడు. ఇదే విధంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంపీపీగా పనిచేసిన తోరాటి లక్ష్మణరావు కూడా చొప్పెల్ల గ్రామ ఎంపీటీసీ సభ్యుడే. అప్పట్లో వైస్ ఎంపీపీలుగా ఇద్దరు బాధ్యతలు నిర్వహించిన వారిలో వాసంశెట్టి దుర్గ భవాని ఆలమూరు గ్రామ ఎంపీటీసీ సభ్యురాలిగా కొనసాగారు.దీంతో ప్రభుత్వాలు మారినా, ఎంపీపీ పదవి చొప్పెల్ల గ్రామానికే, వైస్ ఎంపీపీ పదవి ఆలమూరు గ్రామానికే దక్కడం విశేషంగా మారింది. మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. ఆలమూరు మండలంలోని అన్ని గ్రామాలతో పోలిస్తే చొప్పెల్ల, ఆలమూరు గ్రామాల్లో మాత్రమే అత్యధికంగా మూడేసి ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.ఈ రెండు గ్రామాలకు మండల పరిషత్‌లో సమాన ప్రాతినిధ్యం ఉండటంతో పాటు, వరుసగా రెండు పర్యాయాలు కీలక పదవులు కూడా ఇదే గ్రామాలకు దక్కడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

అల్లూరి నాగమణి నామినేషన్‌కు పోటెత్తిన జనసందోహం!





కౌతాళం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీ ర్యాలీ.. మహిళల మంగళహారతులు, యువత జైజై నినాదాలతో హోరెత్తిన పురవీధులు

కౌతాళం,నవంబర్ 19 ప్రజా జ్యోతి కౌతాళం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. అధికార కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు సతీమణి అల్లూరి నాగమణి నామినేషన్ కార్యక్రమం భారీ జనసందోహం మధ్య ఉత్సాహభరితంగా సాగింది. నామినేషన్ దాఖలు సందర్భంగా కౌతాళం పట్టణంలో ఎటుచూసినా ప్రజల సందడే కనిపించింది.అల్లూరి నాగమణి నామినేషన్ వేసేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా తరలివచ్చారు. కౌతాళం పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీకి దారిపొడవునా ప్రజలు ఘనస్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా, యువకులు జైజై నినాదాలతో ఉత్సాహం నింపారు. పెద్దలు ఆశీర్వాదాలు అందిస్తూ తమ మద్దతు తెలిపారు. భారీగా తరలివచ్చిన ప్రజలతో కౌతాళం పట్టణ వీధులు జనసంద్రంగా మారాయి.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అల్లూరి నాగమణి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికల్లో విజయం సాధించి కౌతాళం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు ముందుంటానని, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు,మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.కౌతాళం అభివృద్ధే ధ్యేయంగా ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతామని కూటమి శ్రేణులు నినదించాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు చుడి ఉలిగయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణతో పాటు భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.కౌతాళం ఎన్నికల బరిలో అల్లూరి నాగమణి నామినేషన్‌తో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

తెనగల్లు టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా కె.ఎల్.గౌసిద్ధ.

అవకాశం కల్పించిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు.

గ్రామాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టడం నా బాధ్యత – సర్పంచ్ అభ్యర్థి కెఎల్.గౌసిద్ధ.

కళ్యాణదుర్గం ప్రతినిధి శివ :– నవంబర్ 19, 2026, (ప్రజా జ్యోతి న్యూస్) తెనగల్లు గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కె.ఎల్.గౌసిద్ధ నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. యువత, మహిళలు, రైతులు పెద్దలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి డప్పు వాయిద్యాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.పసుపు సైన్యంతో దద్దరిల్లింది.గౌసిద్ధ గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే,కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలిచే,ప్రజా సేవకే అంకితమైన నిజమైన నాయకుడు.గతంలో ఎన్నో సేవా కార్యక్రమాల్లో ముందుండి గ్రామ ప్రజల మనసు గెలుచుకున్న వ్యక్తి.ఈ సందర్భంగా గౌసిద్ధ మాట్లాడుతూ,నా మీద నమ్మకం ఉంచి తెనగల్లు సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.పెద్దలు నా మీద పెట్టుకున్న ఈ నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తెనగల్లు గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే నా ఏకైక



లక్ష్యం.నాకు పదవి కావాలని కాదు,మన గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే తపనతోనే పోటీ చేస్తున్నాను అని స్పష్టం చేశారు.సర్పంచ్ అభ్యర్థిగా నా మీద దయ ఉంచి గెలిపిస్తే,గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా.మరియు రోడ్లు,డ్రైనేజీ,వీధి దీపాలు ఏర్పాటు చేస్తా,పేదలకు ఇళ్ళు,యువతకు ఉపాధి ముఖ్యంగా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం నా ముఖ్య ఉద్దేశం.గ్రామాన్ని అభివృద్ధి చేసేది మాటలతో కాదు,చేతలతో చేసి చూపిస్తానని తెలుపుతూ, ఈ క్రమంగా గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, సురేంద్ర బాబు నమ్మకాన్ని,చంద్రబాబు గారి ఆశీర్వాదాన్ని నిలబెట్టడానికి తెనగల్లు ప్రజలందరూ ఏకతాటిపైకి కలిసి వచ్చి



సర్పంచ్ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెనగల్లు గ్రామంలో టిడిపి జెండా ఎగారాలని కూటమి ప్రభుత్వం గెలిస్తేనే ప్రతి గ్రామంలో అభివృద్ధికి బాటలని, తెనగల్లు గ్రామంలో ప్రజలంతా టిడిపి పార్టీ కి ఓటువేసి ప్రజలని నమ్ముకున్న వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి కె ఎల్.గౌసిద్ధ కోరారు.

మండల పరిషత్ ఎంపీపీ , వైస్ ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవం



– అధికారికంగా ప్రకటించిన ఆర్వో సూర్యప్రకాశరావు
– పొందూరు ఎంపీపీగా కూన సుధ
– ఉప ఎంపీపీగా పూంద్రు రామకృష్ణ
– ప్రమాణ స్వీకారానికి ఎంపీటీసీలు అన్నేపు రాము దంపతులు గై హాజరు
– 21 మందిలో 19 మంది ఎంపీటీసీలు ప్రమాణస్వీకారం

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్: పొందూరు మండల పరిషత్ నూతన పాలకవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.మండల పరిషత్ అధ్యక్షురాలిగా స్థానిక ఎమ్మెల్యే సోదరుడు , పి. ఏ .సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ సతీమణి కోటిపల్లి ఎంపీటీసీ కూన సుధ, ఉపాధ్యక్షుడిగా పొందూరు –1 ఎంపీటీసీ పూంద్రు రామకృష్ణ ఎన్నికయ్యారు. గురువారం పొందూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆర్వో సూర్యప్రకాష్ , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎస్ వాసుదేవ రావు , వెంకటేష్ రామానుజుల ఆధ్వర్యంలో ఇటీవల ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యుల సమక్షంలో అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. అనంతరం టీడీపీ అధిష్టానం ఎంపీపీ ,వైస్ ఎంపీపీ పేర్లను సీల్ కవర్ లో పంపించగా ఎన్నికైన వారి పేర్లను రిటర్నింగ్ అధికారి జి. సూర్యప్రకాశరావు అధికారికంగా ప్రకటించారు.

19 మంది ఎంపీటీసీల హాజరు

ఎన్నికల ప్రక్రియకు తెలుగుదేశం పార్టీ కూటమికి చెందిన 15 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరుకాగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీటీసీ సభ్యులు సైతం



పాల్గొన్నారు.వైసీపీ పార్టీకి చెందిన తొలాపి, తనిమెట్ట, కొంతాడ, లోలుగు ఎంపీటీసీ సభ్యులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించిన ప్రక్రియ అనంతరం కూన సుధను ఎంపీపీగా, పూంద్రు రామకృష్ణను ఉప ఎంపీపీగా ఆర్వో ప్రకటించారు. ఎన్నికైన వారితో ఆర్వో ప్రమాణ స్వీకారం చేయించారు

నూతన పాలకవర్గానికి అభినందనలు

ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, ఉప ఎంపీపీలకు జెడ్పీటీసీ బలగ రాధాకుమారి , ఎంపీటీసీ –4, మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,టి. ఎన్.టి.యూ.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు ,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయ లక్ష్మి,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. అలాగే ఇటీవల ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

మండల అభివృద్ధిపై ఆశలు

నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఎంపీపీ, ఉప ఎంపీపీతో పాటు ఎంపీటీసీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం ప్రాధాన్యత ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ కూన సుధ ,





సత్యన్నారాయణ దంపతులకు ఘనంగా శాలువాతో సత్కరించారు

కోన రఘుపతి సారథ్యంలో సుధీర్ బాబు ఎన్నికల వ్యూహం

వార్డుల్లో విస్తృత ప్రచారం. ప్రజలతో మమేకమవుతూ వైసీపీకి మద్దతు కోరుతున్న చైర్మన్ అభ్యర్థి కాగిత సుధీర్ బాబు



బాపట్ల నవంబర్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల పోరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తనదైన వ్యూహంతో ముందుకు సాగుతోంది. మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి సారథ్యంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కాగిత సుధీర్ బాబు పట్టణంలోని వార్డుల్లో ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. ప్రజల వద్దకు నేరుగా వెళ్తూ వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారంలో తనదైన ముద్ర వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.ప్రతి వార్డులో ఓటర్లను ఆత్మీయంగా పలకరిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలను వివరిస్తున్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మెరుగైన మున్సిపల్ పాలనకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతూ ప్రజల మద్దతును కూడగడుతున్నారు. కోన రఘుపతి రాజకీయ అనుభవం, మార్గదర్శకత్వంతో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.ఈ నెల 26న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించాలని, చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మద్దతు పలకాలని కాగిత సుధీర్ బాబు ఓటర్లను కోరుతున్నారు. తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో ప్రజలతో ఏర్పరుచుకుంటున్న ప్రత్యక్ష సంబంధాలు, వార్డుల వారీగా సాగుతున్న పర్యటనలతో బాపట్ల మున్సిపల్ ఎన్నికల బరిలో వైసీపీ తన ప్రచార వేగాన్ని పెంచుతోంది. రానున్న ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతుందన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.

ముప్పై ఒకటో వార్డులో పులి శ్రీనివాసరావు ప్రచార జోరు

ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మమేకం. స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ



బాపట్ల నవంబర్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 31, వార్డులో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పులి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకుంటూ తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు.ప్రచారంలో భాగంగా స్థానికులతో మాట్లాడి వార్డు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, వార్డు అభివృద్ధికి బాధ్యతగా పనిచేస్తానని హామీ ఇస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని భరోసా కల్పిస్తున్నారు.ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పించి అమూల్యమైన ఓటుతో గెలిపించాలని పులి శ్రీనివాసరావు ఓటర్లను కోరుతున్నారు. ఇంటింటి ప్రచారంతో ముప్పై ఒకటో వార్డులో ఎన్నికల సందడి నెలకొంది.

ప్రజాక్షేత్రంలో నల్లేరు విశ్వనాథ రెడ్డి: పోరుమామిళ్ల సర్పంచ్ అభ్యర్థి షేక్ సునీహా గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం!



పోరుమామిళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి)పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి షేక్ సునీహా గారికి మద్దతుగా, ఆ పార్టీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు ఈరోజు పట్టణంలోని పలు ముఖ్య ప్రాంతాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రధాన వీధుల్లో ప్రచార హోరు

ఉదయం నుంచే నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారంలోకి దిగిన నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు మెయిన్ బజార్, బంగ్లా రోడ్డు, శ్రీనివాస్ నగర్, శ్రీనివాస కాంప్లెక్స్ మరియు పాత పోస్ట్ ఆఫీస్ వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానికులను, వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధి కోసం మద్దతు కోరిన నాయకులు

ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు మాట్లాడుతూ, పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే శ్రీమతి షేక్ సునీహా గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా స్థానికుల నుంచి తమకు సానుకూల స్పందన లభిస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి.

భారీగా తరలివచ్చిన శ్రేణులు

ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పోరుమామిళ్ల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా విభాగం సభ్యులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

దేవనకొండ ఎంపీపీగా ఈ. లక్ష్మీదేవి ప్రమాణస్వీకారం.



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ ప్రతినిధి (రాఘవేంద్ర). దేవనకొండ మండలం పరిషత్ అధ్యక్షురాలుగా టిడిపి ఎంపీటీసీ సభ్యురాలు. ఈ లక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీపీ ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. పలు పరిణామాల అనంతరం ఎంపీపీగా నియమించడం జరిగింది. మండలంలో ఈ సందర్భంగా మండల అభివృద్ధికి కృషి చేస్తూ మరియు ప్రజా సమస్యల పరిష్కారానికీ ప్రాధాన్యమిస్తూ అని తెలిపారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,